
ఆంధ్రజ్యోతి

గరిష్ఠం 26.5
కనిష్ఠం 16.0

ANDHRAJYOTHY



నల్లగొండ

5

సోమవారం 1 డిసెంబరు 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	580.60 (284.7452)	13,857	13,857
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.40 (4.30)	755.08	44.48
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.390 (43.045)	2,100	2,000

చికెన్ ధరలు | లైవ్ : రూ.130 | డ్రెస్ : రూ.210 | స్కిన్‌లెస్ : రూ.230

» మిర్యాలగూడ డివిజన్‌లో మొదలైన నామినేషన్లు
» రేపటి వరకూ నామినేషన్లకు గడువు
» 6వ తేదీన ఉపసంహరణ

గ్రామపంచాయతీ ఎన్నికల మరో ఘట్టం ప్రారంభమైంది. రెండో విడత నామినేషన్లు మొదలు కానున్నాయి. ఈ మేరకు జిల్లా యంత్రాంగం నోటిఫికేషన్ జారీ చేసింది. ఓ వైపు ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తుండగా, మరోవైపు పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డుసభ్యుల స్థానాలకు కైవసం చేసుకునేందుకు పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. పల్లెల్లో ఉదయం నుంచి రాత్రివరకు పార్టీల నేతలతో ఎన్నికల కోలాహలం నెలకొంది. ఏగల్లీలో చూసినా అభ్యర్థులపై చర్చించుకుంటున్నారు.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)



కట్టంగూర్‌లో కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ

రెండో విడత నామినేషన్లు షురూ..

జిల్లాలోని మిర్యాలగూడ డివిజన్‌లో రెండో విడత జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ఆదివారం నాడు మొదలైంది. ఈ నెల 2వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. మిర్యాలగూడ డివిజన్‌లో 10 మండలాల్లో 282 గ్రామపంచాయతీలు, 2418 వార్డు స్థానాలకు ఈ నెల 14న పోలింగ్ జరగనుంది. ఇకపోతే 3వ తేదీన నామినేషన్లను పరిశీలించనుండగా అదే రోజు చెల్లని నామినేషన్ల వివరాలను వెల్లడిస్తారు. 4వ తేదీన అభ్యంతరాలను స్వీకరించి మరుసటి రోజు 5వ తేదీన అభ్యంతరాలను పరిష్కరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు 6వ తేదీ వరకు గడువు ఉండగా, అదేరోజు బరిలో ఉన్న అభ్యర్థులను ప్రకటించి గుర్తులను కేటాయిస్తారు. ఇందుకు సంబంధించి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఇకపోతే 14వ తేదీన ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించి, అదేరోజు ఫలితాలు లెక్కించి విజేతలను ప్రకటిస్తారు. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా ఆ రోజే జరగనుంది.

అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ శనివారంరాత్రి ముగిసింది. రెండో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికలో ప్రధాన పార్టీలు ఇంకా గందరగోళంలో ఉన్నాయి. గ్రామాల్లో పట్టు ఉన్న అభ్యర్థులను బరిలో దించేందుకు తర్జనభర్జన పడుతున్నారు. గ్రామంలో పట్టు ఉన్న స్వతంత్ర అభ్యర్థులకు పార్టీ కండువాలు కప్పి బరిలో నిలిపేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. గ్రూపులుగా సమావేశాలు నిర్వహిస్తూ, ఎవరు పోటీలో నిలిస్తే అనుకూలంగా ఉంటుందని చర్చించుకుంటున్నారు. వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు కూడా చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. యువత నుంచి పెద్దల వరకు పోటీకి సిద్ధమవుతున్నారు. ఒక్క వార్డులో ఒకే పార్టీకి..

- మిగతా 8 వ పేజీలో...

రెండో విడత

నామినేషన్ కౌంటర్ 1వ రోజు

జిల్లా	30న సర్పంచ్‌కు	ఇప్పటివరకు మొత్తం	వార్డు స్థానాలకు	ఇప్పటివరకు మొత్తం
నల్లగొండ	163	163	156	156
సూర్యాపేట	67	67	38	38
యాదాద్రి	110	110	166	166
మొత్తం	340	340	360	360

చివరికి ఎవరు బరిలో..

గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రధాన పార్టీలన్నీ కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. మెజార్టీ సర్పంచ్ స్థానాలను, ఉపసర్పంచ్, వార్డు స్థానాలను కైవసం చేసుకునేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. పెల్లెల్లో యువత నుంచి పెద్దల వరకు ఎన్నికలపై రాత్రి, పగలు పోటీలో ఉండే అభ్యర్థులపై గ్రూపు ల వారీగా చర్చలు సాగిస్తున్నారు. ఎవరిని బరిలో దించితే బాగుంటుంది, వారి బలాబలాలపై ఆరా తీస్తున్నారు. ఎన్నికల్లో ఎవరు నిలబడుతున్నారు. ఎవరు పోటీకి సరైన వారు. ఎవరికి మద్దతు ఇవ్వాలి. అనే చర్చలు జోరుగా నడుస్తున్నాయి. పార్టీలు, కుల సంఘాల నాయకులు సమావేశాలు నిర్వహించి అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. చివరికి ఎవరు బరిలో ఉంటారు అన్న అంశాలపై కూడా నేతల్లో చర్చించుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఎవరికి మొగ్గుచూపుతారో అనే ఆసక్తి నెలకొంది. ఏదీఏమైనా వీలైనన్ని మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలన్న లక్ష్యంతో పార్టీలు ముందుకు సాగుతున్నాయి.

రెండో విడతలో జరిగే మండలాలు ఇవే

మండలం	జీపీల సంఖ్య	వార్డుల సంఖ్య
అడవిదేవులపల్లి	13	108
అనుముల	24	202
దామరచర్ల	35	302
మాడ్గులపల్లి	28	238
మిర్యాలగూడ	46	394
నిడమనూర్	29	256
పెద్దవూర	28	244
తిరుమలగిరిసాగర్	35	288
త్రిపురారం	32	270
వేములపల్లి	12	116
మొత్తం	282	2418

అవగాహనతోనే నివారణ

హెచ్ఐవీ పాజిటివ్ కేసుల్లో స్వల్ప తగ్గుదల



జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం 1,549 మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. రికార్డులలెక్కని మరికొంత మంది ఉంటారని లెక్కలు చెబుతున్నాయి. అవగాహనతోనే వ్యాధి నివారణ సాధ్యం. దంపతులతో పాటు అందరూ నైతిక విలువలు పాటిస్తేనే ఎయిడ్స్ శాశ్వత నివారణ సాధ్యమని చెబుతున్నారు. గర్భిణులు విధిగా హెచ్ఐవీ పరీక్షకు అంగీకరించాలి. ప్రభుత్వం సూచిస్తున్నట్లు కాబోయే జంట వివాహానికి ముందే హెచ్ఐవీ పరీక్షలు చేయించుకుంటే మంచిదని వైద్యులు పేర్కొంటున్నారు.

- (ఆంధ్రజ్యోతి-భువనగిరి టౌన్) - వివరాలు 7లో

పసిప్రాయంపై పసుపుతాడు

నిర్మూలనకు చర్యలు చేపట్టినా మార్పు అంతంతే

బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు



బాల్య వివాహ నిరోధక చట్టం-2006 ప్రకారం 18 ఏళ్లలోపు ఆడ పిల్లలకు, 21 ఏళ్లలోపు ఉన్న యువకులకు వివాహం చేయడం చట్టరీత్యా నేరం. బాల్య వివాహం జరిపించినా, నిర్వహించినా, ఆధ్వర్యం వహించినా, ప్రోత్సహించినా, వారికి కనీసం రెండేళ్ల జైలు శిక్ష లేదా రూ.లక్ష జరిమానా విధిస్తారు. కానీ ఇవేమీ పట్టించుకోకుండా బాల్య వివాహాలు నిర్వహిస్తూనే ఉన్నారు. చిన్న వయస్సులో పెళ్లిళ్లతో బాలలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి, సూర్యాపేట (కలెక్టరేట్)

- వివరాలు 7లో



మద్యం దుకాణాలకు ఎన్నికల కిక్

» నేటి నుంచి కొత్త మద్యం దుకాణాలు ప్రారంభం
» వైన్స్ దుకాణాల యజమానుల్లో జోష్
» ఓట్ల వేటలో మద్యం పంపిణీ మామూలే
» డిసెంబరు నెలంతా మద్యానికి ఫుల్ డిమాండ్
» ఉమ్మడి జిల్లాలో 329 మద్యం దుకాణాలు

కొత్త మద్యం దుకాణాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 2025-27 సంవత్సరానికి సంబంధించి ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీని తీసుకరావటమే కాకుండా లాటరీ ప్రక్రియ ద్వారా దుకాణాలను కేటాయించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఉన్న లైసెన్స్‌ల గడువు నవంబరు 30తో ముగియడంతో కొత్త మద్యం దుకాణాలను డిసెంబరు 1నుంచి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. కొత్త మద్యం దుకాణాలు 2027 నవంబరు 30 వరకు రెండేళ్లపాటు నిర్వహించనున్నారు.

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

ఉమ్మడి జిల్లాలో మొత్తం 329 మద్యం దుకాణాలు ఉండగా, నల్లగొండ జిల్లాలో 154, సూర్యాపేట జిల్లాలో 93, యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 మద్యం దుకాణాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో ఈనెలలో మద్యం షాపుల్లో విక్రయాలు భారీగా ఉండే అవకాశాలున్నాయి. ఇప్పటికే మద్యం వ్యాపారులు డీడీలను కట్టి మద్యాన్ని తీసుకొని నూతన షాపులకు తరలించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సోమవారం పూజలు నిర్వహించిన అనంతరం విక్రయాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లుచేశారు. గత మూడు నాలుగు రోజులుగా పాత దుకాణాల్లో మద్యం ప్రియులకు తాము అనుకున్న బ్రాండ్ లభించకపోవడంతో ఏదో ఒక బ్రాండ్ కొనుగోలు చేసి తాగిన సందర్భాలూ ఉన్నాయి. పాత మద్యం దుకాణాలకు చివరి వారంలో మద్యం కేటాయింపులు నిలిపివేయడంతో వ్యాపారులు సైతం తమ దగ్గర ఉన్న నిల్వలను విక్రయించారు. అదేవిధంగా వైన్స్‌ల వెంట ఉన్న మాల్ట్‌లలో పెద్దఎత్తున కొనుగోలు చేసిన మద్యం ప్రియులు వైన్స్‌లలో అందుబాటులోలేని మద్యాన్ని బార్‌లలో కొనుగోలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే నామినేషన్ల స్వీకరణ ప్రారంభంకావడంతోపాటు ఈ నెల 17వరకు మూడు విడతలుగా పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకూ మద్యం విక్రయాలు పెద్దఎత్తున జరగనున్నట్లు తెలుస్తుంది. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ఖర్చులకు వెనకాడకుండా పల్లెల్లో మద్యాన్ని ఏరులై పారించనున్నారు. దీనికితోడు డిసెంబరు చివరి వారంలో 31వ తేదీన పాత సంవత్సరానికి వీడ్కోలు, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలు నిర్వహించుకోవడానికి మద్యాన్ని పెద్దఎత్తున కొనుగోలు చేయనున్నారు. నూతన సంవత్సరం మొదటి వారం మొత్తం సెలబ్రేషన్‌లు జరుపుకోవడానికి మద్యం ప్రియులు ఉత్సాహం చూపనున్న నేపథ్యంలో ఆబ్కారీ శాఖకు భారీగా ఆదాయం....

- మిగతా 8 వ పేజీలో...

ఏ పంచాయితీ లేకుండా..

● ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాలు ఏకగ్రీవం

స్థానిక సంస్థల తొలి విడత ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాల్లో సర్పంచ్, వార్డుసభ్యుల పదవులు ఏకగ్రీవం అవుతున్నాయి. గ్రామస్థులు, నాయకులు పార్టీలకతీతంగా తీర్మానాలు చేసుకుంటున్నారు.

7

పల్లె పాలనకు 61 ఏళ్లు

● 1964లో తొలి ఎన్నికలు
● నాడు పరోక్షం.. నేడు ప్రత్యక్షం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1964లో పరోక్ష పద్ధతిలో తొలిసారి స్థానిక ఎన్నికలు నిర్వహించారు. ఓటర్లు వార్డు సభ్యులను ఎన్నుకుంటే వారు సర్పంచ్, ఉపసర్పంచ్‌ను ఎన్నుకునేవారు. 1976 తర్వాత ప్రత్యక్ష పద్ధతిన ఎన్నికలు జరుగుతున్నాయి.

బ్రాహ్మణులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

నల్లగొండ కల్చరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి):బ్రాహ్మణ సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం ఉండే విధంగా రాజకీయ పార్టీలు చూడాలని బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర నేతలు కొలనుపాక రవికుమార్, దేవి ప్రసాద్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఎంబీఆర్ ప్రాంగణంలో బ్రాహ్మణ వేల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు బ్రాహ్మణ సమాజం వెన్నంటే ఉండాలన్నారు. బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం లేని కారణంగా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. సమ్మేళనంలో బ్రాహ్మణ పరిషత్ జిల్లా, రాష్ట్ర నాయకులు మంత్రవాది శ్రవణ్‌కుమార్, రామారావు, నరసింహారావు, వేణుగోపాల్‌రావు, చకిలం సంధ్యారాణి, నీరజ, వాసుదేవశర్మ, రమణారావు, సుధాకర్‌రావు, ఆదిత్యశర్మ పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో సీపీఐ ఒంటరి పోరు

చండూరు, నవంబరు30 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల్లో సీపీఐ ఒంటరిగా పోటీ చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య తెలిపారు. చండూరులో సీపీఐ కార్యాలయం మాదగోని నర్సింహ భవన్‌లో ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలుస్తున్న కమ్యూనిస్టులకు పంచాయతీ ఎన్నికల్లో పట్టం కట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొండాపురం, పుల్లెం ల, కస్తాల, దోనిపాముల, బంగారిగడ్డ, జోగిగూడెం గ్రామ పంచాయితీల్లో సర్పంచ్‌లతో పాటు వార్డులకు తమ పార్టీ పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఐ అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు.

ఆపరేషన్ కగార్ రాజ్యాంగ విరుద్ధం

● పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్



సమావేశంలో మాట్లాడుతున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్

నల్లగొండ టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ కగార్ రాజ్యాంగ విరుద్ధమని పౌర హక్కుల సంఘం (సీఎల్‌సీ) రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని లయన్స్‌క్లబ్‌లో వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దర్శనం నర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మారేడుమిల్లి, రంపచోడవరం బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, ఆపరేషన్ కగార్‌ను విరమించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం అత్యంత పాశవికంగా ఆదివాసీలు, మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేస్తోందన్నారు. కోర్టులు, చట్టాలు ఈ విషయంలో జోక్యం చేసుకోకుండా అన్ని వ్యవస్థలను బీజేపీ విధ్వంసం చేసిందన్నారు. దేశంలో జరిగిన ఎన్‌కౌంటర్లన్నీ రాజ్యాంగ విరుద్ధమేనన్నారు. హిడ్మా ఆదివాసులకు హీరో అని, 20 కోట్ల ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని తెలిపారు. విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆర్.జనార్దన్, బీసీపీ రాష్ట్ర కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తన సొంత ఎజెండాను అమలు చేయడానికి దేశ సంపదను విదేశీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతోందన్నారు. పౌర, మానవ హక్కుల కమిషన్లు జోక్యం చేసుకొని మానవ హననాన్ని ఆపాలన్నారు. అడవులను కొల్లగొట్టి పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న బీజేపీ విధానాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి, సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత అనంత రెడ్డి, ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ సీహెచ్ సుధాకర్‌రెడ్డి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, టీజేఎస్ జిల్లా కార్యదర్శి నాగేశ్వర్‌రావు, సీపీఎం, సీపీఐ పట్టణ కార్యదర్శులు దండెంపల్లి సత్తయ్య, కేఎస్ రెడ్డి, హెచ్ఆర్ఎఫ్ నాయకులు గురూజీ, ఆదివాసీ పోరాట సంఘీభావ వేదిక నాయకులు రాములు, ఇందూరు సాగర్, రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు బొమ్మకంటి కొమరయ్య, మట్టిమనిషి పాండు రంగారావు, రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి చిరంజీవి, విద్య పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఆర్.విజయ్ కుమార్, భట్టు రామ చంద్రయ్య, పీవైఎల్ జిల్లా కార్యదర్శి బీవీ చారి, ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు బొంగారాల నర్సింహ, సీఐటీయూ నాయకులు అవుట రవీందర్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్, శంకర్, మురళి, పీడీఎస్‌యూ నాయకులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

మాజీ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

తిప్పర్తి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్రం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ చట్టం చేసిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ విద్యావిధానం 2020 ద్వారా విద్యారంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని మతపరమైనవిభజన విద్యార్థులలో కలిగించే అంశాలు అందులో ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులు సక్రమంగా పని చేయలేక విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టలేకపోతున్నారని అన్నారు. అందరికీ ఒకే విద్య అందినప్పుడే సమాజ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కేంద్రం కార్పొరేట్ అనుకూల విధానాన్ని అనుసరించడంతో జీడీపీ 7.8 నుంచి 6.4 పడిపోయిందని గుర్తు చేశారు. ఈ ఏడాదికి నిరుద్యోగ రేటు 9.2 శాతం ఉందని అన్నారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి విద్యకు 60 శాతం గ్రాంటును కేంద్రమే ఇవ్వాలన్నారు. పాఠశాలల్లో నూతన అడ్మిషన్లు తగ్గడానికి ప్రభుత్వ నిర్ణయాలే కారణమని విమర్శించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసాచారి, కార్యదర్శులు చిలుక రాజు రాములు, జి.నాగమణి, పెరుమాళ్ల వెంకటేశం, ఎడ్ల సైదులు, నల్ల నర్సింహా, నర్రా శేఖర్ రెడ్డి, పిన్నం వీరాచారి, తదితరులు పాల్గొన్నారు.


పత్రీజీ ధ్యాన మహాయాగాన్ని విజయవంతం చేయాలి



శాకాహార ర్యాలీ నిర్వహిస్తున్న సొసైటీ సభ్యులు

కొండమల్లేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ డిసెంబరు 21 నుంచి 31వ తేదీ వరకు పత్రీజీ ధ్యాన మహాయాగం విజయవంతం చేయాలని నిర్వాహక కమిటీ సభ్యులు దామోదర్‌రెడ్డి కోరారు. ఆదివారం పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పట్టణంలో శాకాహార ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాస్పల్లి గ్రామంలో పత్రీజీ పిరమిడ్‌ధ్యాన కేంద్రంలో మహాయాగం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యానికి మించిన సంపద లేదని, శాకాహారం భుజించడం, నిత్యం ధ్యానం చేయడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలిపారు. సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు నీలా లక్ష్మయ్య, బచ్చు వెంకటేశ్వర్లు, నిర్వాహక కమిటి సభ్యులు జగదీష్‌రెడ్డి, శివకుమార్, గండె వెంకటయ్య, గాంధీ, సతీష్, పుష్ప, బచ్చు ధనలక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న నారి ఐలయ్య

దేవరకొండ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నారి ఐలయ్య అన్నారు. దేవరకొండలో ఆదివారం నిర్వహించిన సీపీఎం నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై సీపీఎం ప్రజలపక్షాన నిరంతరం పోరాడుతుందన్నారు. డబ్బులు, మద్యం, ప్రలోభాలు పెట్టే అభ్యర్థులను ఓడించాలన్నారు. గ్రామాలలోని ప్రజలు ఇప్పటికే పలు సమస్యలతో ఇబ్బందులుపడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిజాయితీ కలిగి సీపీఎం బలపర్చిన అభ్యర్థులను ఎన్నికలలో గెలిపించుకోవాలని ఆయన కోరారు.సమావేశంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు కంభాలపల్లి ఆనంద్, నాయకులు వెంకటయ్య, నాగరాజు, బిజిలి లింగయ్య, బుడిగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మా ఓటును అమ్ముకోము

● మేటిచందాపురం గ్రామంలో గోడపై రాయించిన ఓటరు



మర్రిగూడ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): 'డబ్బు, మద్యానికి నా ఓటు అమ్ముకోము' అని తన ఇంటి ప్రహరీపై రాయించాడు ఓ ఓటరు. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం మేటి చందాపురం గ్రామానికి చెందిన పగిళ్ల రామచంద్రం, జ్యోతి దంపతులు వారి ఇంటి ప్రహరీపై హెచ్చరికలా రాయించారు. సర్పంచ్‌గా పోటీ చేసే అభ్యర్థులు మా ఇంటి ముందుకు రాగానే హెచ్చరిక బోర్డు చదివి ఇంట్లోకి రావాలని చెబుతున్నారు. గ్రామ ప్రజలు మద్యానికి డబ్బుకు, బిర్యానీకి రూ.500 నుంచి రూ.1000లకు ఆశపడి ఓటును అమ్ముకోవద్దని, ఓటును ప్రజాస్వామ్యబద్ధంగా వేసే హక్కు ఉందని చెప్పారు. ప్రజలకు కనువిప్పు కలగాలని ఆలోచించి ఓటర్లు అందరూ తమలాగే ఉండాలని తెలిపారు.

రైలునుంచి జారిపడి వ్యక్తి మృతి

యాదగిరిగుట్ట రూరల్, నవంబరు 30,(ఆంధ్రజ్యోతి): రైలునుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. భువనగిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ కృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం.. వంగపల్లి- ఆలేరు రైల్వేస్టేషన్ పరిధిలో ఆదివారం మధ్యరాత్రి 2.25 గంటల ప్రాంతంలో గుర్తుతెలియని రైలు నుంచి గుర్తుతెలియని వ్యక్తి (45) జారిపడి మృతి చెందాడు. మృతదేహంపై తెల్లని చెక్స్ కలిగిన షర్టు, నీలం రంగు జీన్స్ పాయింట్, మెడలో నల్లని దారంతో తాయత్తు ఉన్నాయి. కేసు నమోదు చేసి మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రి మార్చరీలో భద్రపరిచారు. తెలిసిన వారు 9948222169, 8712568454 సమాచారం ఇవ్వాలని రైల్వే కానిస్టేబుల్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



డీసీఎం డ్రైవర్‌కు ఆక్సిజన్ అందిస్తున్న 108 సిబ్బంది

నల్లగొండ క్రైం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి- అద్దంకి బైపాస్ రోడ్డులో జిల్లాకేంద్రంలోని లెప్రసీ కాలనీ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైయ్యాయి. హైదరాబాద్ నుంచి అద్దంకి వైపు వెళ్తున్న డీసీఎం ముందుగా వెళ్తున్న కంటైనర్ ఢీకొనడంతో డీసీఎంలో ఉన్న మోహన్ కృష్ణతో పాటు కోటేశ్వర్‌రావుకు గాయాలయ్యాయి. డీసీఎంలో కూరగాయలను హైదరాబాద్‌లో ఆన్‌లోడ్ చేసి తిరిగి దాచేపల్లి మండలం వీరాపురం గ్రామానికి వెళ్తున్న సమయంలో నల్లగొండలో ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు వెంటనే 108కు ఫోన్ చేయడంతో సిబ్బందికి అక్కడికి చేరుకొని క్షతగాత్రులకు ఆక్సిజన్ అందించి వారికి ప్రాథమిక చికిత్స చేసి జిల్లాకేంద్ర ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడికి గాయాలు

మేళ్లచెర్వు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండల పరిధిలోని జగ్గుతండా గ్రామ శివారులో జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... జగ్గుతండాకు చెందిన లావుడియా కృష్ణ ఆదివారం ఉదయం తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫీజు పోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ ఆపి ఫ్యూజ్ వేసి ట్రాన్స్‌ఫార్మర్ ఆన్ చేయగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. దీంతో చేతులకు, పొట్టకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వెంటనే ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

బీసీలను అణగదొక్కేందుకు కుట్ర


తిప్పర్తి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీలను అణగదొక్కే కుట్ర జరుగుతోందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల పరిధిలోని యల్లమ్మగూడెం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి భర్తను శనివారం కిడ్నాప్ చేశారనే వార్తలను తెలుసుకున్న ఆయన ఆదివారం బాధితుడి గ్రామానికి వెళ్లి పరామర్శించారు. గ్రామంలో సామాన్యులను అణగ దొక్కుతూ ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదన్నారు. కిడ్నాప్‌నకు గురైన వ్యక్తులకు అధికార పార్టీ నాయకులు క్షమాపణలు చెప్పాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు అంతా ఏకమై బీసీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతున్న సమయంలో అక్కడికి వచ్చిన కొందరు తీన్మార్ మల్లన్న వాస్తవాలు తెలుసుకోవాలంటూ నినాదాలు చేశారు. దీంతో ఇద్దరు అభ్యర్థులకు అనుచరులు నినాదాలు చేయడంతో ఎమ్మెల్సీ మల్లన్న అక్కడి నుంచి వెళ్లిపోయారు.



బాధితులతో మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్న

ఏ పంచాయితీ లేకుండా..

● ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాలు ఏకగ్రీవం ● గ్రామస్థులు, నాయకుల తీర్మానాలు ● ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవాలు ● అధికారిక ప్రకటనే తరువాయి



తుర్కపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల తొలి విడత ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాల్లో సర్పంచ్, వార్డుసభ్యుల పదవులు ఏకగ్రీవం అవుతున్నాయి. గ్రామస్థులు, నాయకులు పార్టీలకతీతంగా తీర్మానాలు చేసుకుంటున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో సర్పంచులు, వార్డు స్థానాలకు ఒక్కో నామినేషన్ దాఖలు అయ్యాయి. ఒక్క నామినేషనే దాఖలు కావడంతో అధికారిక ప్రకటనే తరువాయిగా మారింది. యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని నాలుగు గ్రామాల్లో సర్పంచులు, వార్డు సభ్యులను ఏకగ్రీవమయ్యాయి. మండలంలోని కోనాపూర్, రామోజీనాయక్ తండా గ్రామపంచాయతీలో పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యులు పూర్తిగా ఏకగ్రీవం కాగా, వేలుపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్, మూడు వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ఐదు వార్డుల్లో ఇద్దరు చొప్పున నామినేషన్లు వేశారు. ఆ వార్డులు కూడా ఏకగ్రీవం చేసేందుకు నాయకులు మంతనాలు చేస్తున్నారు. కోనాపూర్ గ్రామపంచాయతీ జనరల్ కాగా, ఇక్కడ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు చాడ బాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచ్‌గా నీల కరుణాకర్(బీఆర్ఎస్ మద్దతుదారు) ఎన్నికయ్యారు. వేలుపల్లి సర్పంచ్‌గా గుండ సిద్దులు ఎన్నికయ్యారు. గుజ్జావానికుంట సర్పంచ్‌గా గుగులోత్ దూప్‌సింగ్‌నాయక్ ఎన్నికయ్యారు. వీరి ఎన్నికను అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

'గొల్లగూడెం' రెండోసారి ఏకగ్రీవం

తుర్కపల్లి మండలం గొల్లగూడెం గ్రామపంచాయతీలో ఉన్న రామోజీనాయక్ 2018లో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడింది. ఏకగ్రీవం చేసుకుంటే ప్రభుత్వం ఇచ్చే నజరానాను గ్రామాభివృద్ధికి వినియోగించు కోవాలనే ఉద్దేశంతో 2018 జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గ్రామస్థులు బానోత్ శారదశంకర్‌ను ఏకగ్రీంవగా ఎన్నుకున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో సర్పంచ్ ఎస్టీ జనరల్ కాగా, పార్టీలకతీతంగా మళ్లీ ఏకగ్రీవం చేసుకునేందుకు గ్రామస్థులు, కుల పెద్దలు సమావేశమై తీర్మానించారు. సర్పంచ్‌గా బానోత్ సతీస్‌కుమార్ (ఉమ్మడి అభ్యర్థి), ఉపసర్పంచ్‌గా దీరావతు రాములు ఎన్నికయ్యారు. వీరి ఎన్నికను అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. చోక్లతండా, బద్దుతండా గ్రామపంచాయతీల్లో కూడా ఏకగ్రీవానికి మంతనాలు జరుగుతున్నాయి.

ఆత్మకూరు(ఎం)లో ఒక సర్పంచ్, 12 వార్డులు ఏకగ్రీవం

ఆత్మకూరు(ఎం): యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో ఒక సర్పంచ్ స్థానంతో పాటు 12వార్డులు ఏకగ్రీవమయ్యాయి. నామినేషన్ల చివరి రోజు(నవంబరు 29) వరకు మండలంలో ఉప్పలపహడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి ఒకటి, 8 వార్డు లకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలయ్యాయి. సారగండ్ల గూడెం లో మూడు వార్డులు, టీ రేపాకలో ఒక వార్డు ఏకగ్రీవమయ్యాయి. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఉప్పలపహడ్ సర్పంచ్ స్థానానికి చిన్నం బీరప్ప (కాంగ్రెస్ మద్దతుదారు) నుంచి నామినేషన్ దాఖలైంది. గ్రామంలో 8 వార్డులకు ఒక్కో నామినేషన్ మాత్రమే వేశారు. 1వ వార్డు ఆకుల పావని (బీఆర్ఎస్ మద్దతుదారు), 2వ వార్డు గంధమల్ల అయోధ్య (కాంగ్రెస్ మద్దతుదారు), 3వ వార్డు గంగపురం పరమేష్(కాంగ్రెస్ మద్దతుదారు), 4వ వార్డు తీగల స్వప్న(కాంగ్రెస్ మద్దతుదారు), 5వ వార్డు రాంపాక నర్సయ్య(బీఆర్ఎస్ మద్దతుదారు), 6వ వార్డు మర్యాల స్వరాజ్యలక్ష్మీ(కాంగ్రెస్ మద్దతుదారు), 7వవార్డు లోడి సునీత (కాంగ్రెస్ మద్దతుదారు), 8వ వార్డు చిన్నం శ్రీనివాస్ (బీఆర్ఎస్ మద్దతుదారు) నామినేషన్లే దాఖలయ్యాయి. సారగండ్లగూడెంలో నాలుగు వార్డులకు 1వ వార్డు పంగ యాదగిరి(బీఆర్ఎస్ మద్దతుదారు), 3వ వార్డు యాట సోమక్క(కాంగ్రెస్ మద్దతుదారు), 4వ వార్డు సారగండ్ల స్వాతి (కాంగ్రెస్ మద్దతుదారు), టీరేపాకలో 3వార్డు పిల్లలమర్రి పద్మ (కాంగ్రెస్ మద్దతు దారు) మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు.

● గ్రామపంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికకు నామినేషన్ అనే మొదటి ఘట్టం ముగిసింది. మరో వైపు ఒకే పార్టీలో ఒక్కరి కంటే ఎక్కువ నామినేషన్ వేసిన స్థానాల్లో ఆశావాహుల బుజ్జగింపుల పర్వం కొనసాగుతోంది.

ములకలపల్లిలో ఏకగ్రీవానికి నిర్ణయం.. బంగారిగడ్డలో వేలం

గుర్రంపోడు: నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం ములకలపల్లి సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు గ్రామస్థులు నిర్ణయించారు. రామాలయం వద్ద ఆదివారం సమావేశమై గ్రామానికి చెందిన బొడ్డుపల్లి లింగస్వామిని ఎన్నుకునేందుకు తీర్మానించారు. సర్పంచ్ స్థానం జనరల్ అయింది. వార్డులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని నిర్ణయించారు. గ్రామంలో సగం వరకు పూర్తయిన రామాలయ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ముందుకు వచ్చిన బొడ్డుపల్లి లింగస్వామిని సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నట్లు సమాచారం. మూడో విడతగా డిసెంబరు 3 నుంచి జరిగే నామినేషన్ల ప్రక్రియలో గ్రామస్థుల నిర్ణయం మేరకే నామినేషన్లు వేయాలని నిర్ణయించారు.

చండూరు రూరల్: నల్లగొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి రూ.73 లక్షలకు గ్రామానికి చెందిన మహ్మద్ సమీనా ఖాసీం దక్కించుకున్నారు. ఆదివారం గ్రామంలోని పెద్దల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో అధికార పార్టీ అభ్యర్థికి, స్వతంత్ర అభ్యర్థి మహ్మద్ సమీనా ఖాసీంలకు మధ్య జరిగిన వేలంలో అత్యధికంగా రూ.73 లక్షలకు ఆమె వేలంలో దక్కించుకున్నారు. వేలం ద్వారా వచ్చిన డబ్బులను గ్రామంలో నూతనంగా నిర్మించబోయే కనకదుర్గ దేవాలయ నిర్మాణానికి వినియోగించాలని గ్రామస్థులు తీర్మానించారు.

కనగల్ మండలంలో...

కనగల్: నల్లగొండ జిల్లా కనగల్ మండలంలోని బచ్చన్నగూడెం, తేలకంటిగూడెం గ్రామాల్లో ఒక్కో నామినేషన్ దాఖలైంది. గ్రామాల అఖిలపక్ష నాయకులు, గ్రామపెద్దల నిర్ణయంతో కాంగ్రెస్ మద్దతుదారులుగా ఉన్న ఎడ్ల లిఖిత గణేష్‌యాదవ్(బచ్చన్నగూడెం), బైరు నాగమణి(తేలకంటిగూడెం) ఒక్కరే నామినేషన్ల దాఖలు చేశారు. ఆయా గ్రామాల్లో 8చొప్పున వార్డులకు ఒక్కో నామినేషన్ దాఖలైంది. వీరి ఎన్నికను అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

ఆయకట్టుకు నీటి కటకట

● ఎత్తిపోతలపై పర్యవేక్షణ కరువు ● నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్ చోరీ ● ఆయకట్టుకు నీరందక రైతుల ఆందోళన



శివగంగ లిఫ్టు ఇరిగేషన్ పథకం

చింతలపాలెం, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం పాత వెలటూరు వద్ద ఉన్న శివగంగా ఎత్తిపోతల లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో నాలుగు ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి సుమారు రూ.50 లక్షల విలువైన కాపర్ వైర్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. దీంతో ఈ పథకం కింద ఉన్న 13,390 ఎకరాల ఆయకట్టుకు ఆరు తడులకు నీరు అందకుండా పోయింది. 2017లో రూ.9.90కోట్ల వ్యయంతో నిర్మించిన శివగంగా లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఈ ప్రాంత రైతులకు ప్రధాన నీటి వనరుగా ఉంది. గత సంవత్సరమే రూ.1.20కోట్లతో మరమ్మతులతో లిఫ్ట్‌ను పునరుద్ధరించారు. అయితే ప్రస్తుత నీటి అవసరమైన సమయంలో చోరీ జరిగింది. ఇప్పటి వరకు అధిక వర్షాలు, నాగార్జునసాగర్ కాల్వ నీరు అందుబాటులో ఉండడంతో లిఫ్ట్ అవసరం పెద్దగా రాలేదు. ప్రస్తుతం వర్షాలు, కాల్వ నీరు ఆగిపోవడంతో సాగులో ఉన్న పంటలకు తక్షణమే నీరు అవసరమైంది. ఈ కీలక తరుణంలో లిఫ్ట్ పని చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాల్వ నీరు వచ్చినప్పుడు లిఫ్ట్‌తో అవసరం లేదన్న కారణంతో అధికారులు మూడు నెలల క్రితం విధులు నిర్వహిస్తున్న వాచ్‌మన్లను, లిఫ్ట్ ఆపరేటర్లను తొలగించారు. దీంతో పర్యవేక్షణ కొరవడి, ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్లను దొంగలు సులభంగా అపహరించుకుపోయారని రైతులు పేర్కొంటున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పదే పదే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నా క్షేత్రస్థాయిలో అధికారులు కేవలం సమీక్షలకే పరిమితమవుతున్నారని రైతులు పేర్కొంటున్నారు. లిఫ్టల నిర్వహణపై దృష్టి సారించడం లేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి లిఫ్ట్‌ను పునరుద్ధరించి, పంటలను కాపాడాలని రైతులను కోరుతున్నారు.



కాపర్ వైర్లు ఎత్తుకెళ్లింది ఈ ట్రాన్స్‌ఫార్మర్ల నుంచే..

పోలీసులకు ఫిర్యాదు చేశాం

నీటి విషయంలో రైతులు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమే. ట్రాన్స్‌ఫార్మర్లు, కాపర్ వైర్లు దొంగిలించారు. ఇప్పుడు మోటార్లు ఆన్ చేయడం చాలా కష్టం. రైతులకు సాగర్ ఎడమ కాల్వ నుంచి మూడు రోజుల్లో నీటిని అందిస్తాం. మోటార్ అన్ చేసినప్పుడు దొంగతనం జరిగిన విషయం అర్థమైంది. వెంటనే చింతలపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం.

● శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈ

పల్లె పాలనకు 61 ఏళ్లు

● 1964లో తొలి ఎన్నికలు ● నాడు పరోక్ష, నేడు ప్రత్యక్ష పద్ధతిలో

మోత్కూరు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): దేశానికి పునాది లాంటి గ్రామపంచాయతీ వ్యవస్థ కాలానుగుణంగా మారుతోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పంచాయతీరాజ్ వ్యవస్థను రూపుపొందిచేందుకు 1957లో కేంద్ర ప్రభుత్వం బల్వంతరాయ్ మెహతా కమిటీని నియమించింది. ఈ కమిటీ గ్రామాల అభివృద్ధి కోసం మూడంచెల (గ్రామపంచాయతీ, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్) వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రభుత్వం ఆమోదించగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1959లో అక్టోబరు 2న అమలులోకి తెచ్చింది. ఉమ్మడి ఏపీలో 1964లో సమగ్ర గ్రామపంచాయతీ చట్టాన్ని రూపొందించి, పరోక్ష పద్ధతిలో తొలిసారి ఎన్నికలు నిర్వహించారు. ఓటర్లు వార్డు సభ్యులను ఎన్నుకుంటే వార్డు సభ్యులు సర్పంచ్, ఉపసర్పంచ్‌ను ఎన్నుకునేవారు. పంచాయతీ సమితిలోని గ్రామాల సర్పంచ్‌లు అందరు కలిసి సమితి అధ్య క్షుడిని, ఉపాధ్యక్షుడిని ఎన్నుకునే వారు. సమితి అధ్యక్షులు జిల్లా పరిషత్ అధ్య క్షుడిని, ఉపాధ్యక్షుడిని ఎన్నుకునే వారు. 1976వరకు ఇదే పరోక్ష పద్ధతి కొనసాగింది.

1978 నుంచి ప్రత్యక్ష పద్ధతిలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు 1978లో కేంద్రం నరసింహం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీ సూచనల మేరకు సర్పంచ్‌లను ప్రత్యక్షంగా ఎన్నుకుంటున్నారు. గ్రామాల ఓటర్లు నేరుగా సర్పంచ్‌ను, వార్డు సభ్యులను ఎన్నుకుంటున్నారు. వార్డు సభ్యులు ఉప సర్పంచ్‌ను ఎన్నుకునే వారు. పంచాయతీ సమితి, జిల్లా పరిషత్ అధ్యక్షులను కూడా ప్రత్యక్ష పద్ధతిలో(ఓటర్లు నేరుగా) ఎన్నుకునే వారు.

1986 నుంచి మండల వ్యవస్థ

తాలూకా పరిధిలో ఉండే పంచాయతీ సమితుల వల్ల గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండడం లేదని భావించి, 1986లో అప్పటి సీఎం ఎన్టీఆర్ మండల వ్యవస్థను తెచ్చారు. పంచాయతీ సమితులు రద్దయి 1987 మార్చి 2 నుంచి మండల వ్యవస్థ అమల్లోకి వచ్చింది. 1987లో తొలిసారి మండల పరిషత్ ఎన్నికలు జరిగాయి. ఈ వ్యవస్థలో మండల అధ్యక్షులను నేరుగా ఓటర్లే ఎన్నుకున్నారు. అప్పుడు ఎంపీటీసీల వ్యవస్థ లేనుందున సర్పంచ్‌లు మండల పరిషత్ సభ్యులుగా ఉండేవారు. సర్పంచులు మండల ఉపాధ్యక్షుడిని, ఎంపీపీలు జిల్లా పరిషత్ చైర్మన్‌ను, వైస్‌చైర్మన్‌ను ఎన్నుకునే వారు.

1992లో రిజర్వేషన్లు

1992లో అమల్లోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణతో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, 1/3 వంతు మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని సూచించింది. అప్పటి నుంచి గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లలో రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం -1994 ద్వారా గ్రామపంచాయతీ, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. 2009లో మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 243(డి) సవరించడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 33శాతం ఉన్న రిజర్వేషన్లను 50 శాతానికి పెంచింది. అప్పటి నుంచి మహిళలకు 50 శాతం రిజరేషన్లు అమలవుతున్నాయి.

ఎయిడ్స్.. అవగాహనతోనే నివారణ

● పాజిటివ్ కేసుల్లో స్వల్ప తగ్గుదల ● అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు



ఎయిడ్స్.. దీనిని జాగ్రత్తలతోనే వ్యాధి ప్రబలకుండా, సోకకుండా చేయొచ్చని వైద్య నిపుణులు పేర్కొంటారు. అవగాహన లేమితో నేటికీ వ్యాపిస్తూనే ఉంది. భర్తల చెడు అలవాట్లతోనే వివాహిత మహిళలకు ఎయిడ్స్ సోకుతున్న శాతం అధికంగా ఉండడం, వీరి కారణంగా పుట్టుకతోనే కొద్ది మంది పిల్లలకు వ్యాధి ఉంటుండటం ఆందోళన కలిగిస్తున్న అంశం. 16 సంవత్సరాలుగా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి ఫలితంగా ఎయిడ్స్ వ్యాప్తిపై అవగాహన పెరిగి కేసుల సంఖ్య తగ్గుతోంది.

● ఆంధ్రజ్యోతి, భువనగిరి టౌన్, భానుపురి

యాదాద్రిభువనగిరి జిల్లాలో పాజిటివ్ రేట్ 9శాతం నుంచి 0.38 శాతానికి తగ్గింది. జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం 1549 మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. భర్తల అనైతిక ప్రవర్తనతో వ్యాధి సోకుతున్న మహిళలు అధికంగా ఉన్నారు. మరికొద్దిమంది స్త్రీ, పురుషులు వ్యక్తిగత చెడు అలవాట్లతో వ్యాధికి గురైతున్నట్లు లెక్కలు పేర్కొంటున్నాయి. ఎయిడ్స్‌పై అవగాహన లేని గర్భిణులు ఇంట్లోనే ప్రసవించడం ద్వారా పుట్టుకతోనే ఎయిడ్స్‌తో ఉన్న 15సంవత్సరాలలోపు పిల్లలు జిల్లాలో 10మందికి పైగా ఉన్నారు. జిల్లాలో అత్యధిక ఎయిడ్స్ పాజిటీవ్ కేసులు భువనగిరి మండలంలోనే ఉండడం, జిల్లావ్యాప్తంగా గుర్తించిన 24 గ్రామాల్లో ఉండటం గమనార్హం. కాగా జిల్లాలో హైరిస్క్‌లో భాగంగా గుర్తించిన 5264 మంది సెక్స్ వర్కర్స్‌కు, 470మంది స్వలింగ సంపర్కులకు, 60 మంది లింగ మార్పిడిదారులకు జిల్లా ఎయిడ్స్ నివారణ. నియంత్రణ సంస్థ ద్వారా ప్రతీ మూడు నెలలకు ఆరోగ్య పరీక్షలు, ప్రతీ ఆరు నెలలకు హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించి వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తున్నారు.



అందుబాటులో చికిత్సకేంద్రాలు

జిల్లాలో ఎంపిక చేసిన 13మండల్లాలోనే 182 గ్రామాల్లో ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్నారు. ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు 29,809 మందికి గాను 24,316 మందికి పరీక్షలు చేయగా 58 మందికి పాజిటీవ్‌గా తేలింది. అలాగే హెచ్ఐవీ ఉన్న గర్భిణులకు జన్మించిన ఆరుగురు శిశువులకు ముందస్తు చికిత్సలద్వారా వ్యాధి సోకకుండా నియంత్రించ గలిగారు. కాగా జిల్లాలో 3 ఎఫ్ఐసీటీసీ కేంద్రాలు, 21 లింక్ ఏఆర్‌టీ ప్లస్ కేంద్రాలు, ఒక లింక్ ఏఆర్‌టీ కేంద్రాల ద్వారా బాధితులకు కౌన్సిలింగ్, పరీక్షలు, మందులు అందిస్తున్నారు. అవసరమైనవారికి రక్తంకూడా ఎక్కిస్తున్నారు. అలాగే ప్రభుత్వం ప్రతి నెలా రూ. 2వేల అసరా పింఛన్ అందిస్తోంది.

నియంత్రణకు ఇలా..

దంపతులతోపాటు అందరూ నైతిక విలువలు పాటిస్తేనే ఎయిడ్స్ శాశ్వత నివారణ సాధ్యమని వైద్య నిపుణులతోపాటు పలువురు అంటున్నారు. కారణాలేమైనప్పటికీ ఎయిడ్స్ సోకిన వారు తమనుంచి ఇతరులకు ప్రబలకుండా స్వీయ జాగ్రత్తలు పాటించాలి. గర్భిణులు విధిగా హెచ్ఐవీ పరీక్షకు అంగీకరించాలి. ప్రభుత్వం సూచిస్తున్నట్టు కాబోయే జంట వివాహానికి ముందే హెచ్ఐవీ పరీక్షలు చేయించుకుంటే మంచిది. హెచ్ఐవీ సోకిన వారు వివాహం చేసుకుంటే పిల్లలకు సోకకుండా వైద్యుల సలహాలను విధిగా పాటించాలి. అలాగే వ్యాధిగ్రస్తులు అన్యూనత భావానికి గురికాకుండా వైద్య చికిత్సలు, మందులు స్వీకరించ గలిగితే సంపూర్ణ జీవితం సాగించవచ్చునని వైద్యులు అంటున్నారు.

ఎయిడ్స్ రహిత జిల్లా లక్ష్యం



ఎయిడ్స్ రహిత జిల్లాలక్ష్యంగా పనిచేస్తున్నాం. లక్ష్యసాధనలో స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు భాగస్వాములు కావాలి. ఎయిడ్స్ వ్యాప్తి, అనర్థాలపై జిల్లాలోని విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నాం. హై రిస్క్ ఏరియాలలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. రక్త మార్పిడి, డయాలసిస్ తదితర వైద్య చికిత్సల ద్వారా ఎయిడ్స్ వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

● డాక్టర్ ఎన్. వంశీకృష్ణ, యాదాద్రిభువనగిరి జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ అధికారి

సూర్యాపేట జిల్లాలో...

ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు సూర్యాపేట జిల్లాలో 16,838 మందికి హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించారు. 140మందికి పాజిటివ్‌గా గుర్తించి ఏఆర్‌టీ మందులు అందజేస్తున్నారు. ప్రస్తుతం ఎఆర్‌టీ సెంటర్‌లో 4,252 మంది హెచ్ఐవీ సోకిన బాధితులకు క్రమం తప్పకుండా ఏఆర్‌టీ మందులతో పాటు అర్హులైన 1,209మందికి ఆసరా పెన్షన్లు అందజేస్తున్నారు. ప్రతి ఆరు నెలలకోసారి సీడీ4, వైరల్‌లోడ్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారు. హెచ్ఐవీ సోకిన గర్భిణులను గుర్తించి వారికి చికిత్స చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు వరకు 21మంది గర్భిణులను గుర్తించి మందులు అందజేస్తున్నారు. 18పాజిటివ్ డెలివరీ కేసులు గుర్తించినట్లు అధికారులు తెలుపుతున్నారు. హెచ్ఐవీ సోకిన తల్లి నుంచి పుట్టిన బిడ్డకు హెచ్ఐవీ రాకుండా 14మంది చిన్నారులను కాపాడామని అధికారులు తెలిపారు. సూర్యాపేట సురక్ష కేంద్రంలో 3058మందికి సుఖ వ్యాధుల లక్షణాలు ఉండగా, అందులో 2514మందికి చికిత్స చేస్తున్నారు.

బాధితులకు మందుల పంపిణీ

జిల్లాలో హైరిస్క్‌లో భాగంగా 3038 మంది సెక్స్ వర్కర్లు, 1313 మంది స్వలింగ సంపర్కులు, 34 మంది లింగమార్పిడి చేసుకున్నవారు ఉన్నారు. వారికి ప్రతి మూడు నెలలకోసారి ఆరోగ్య పరీక్షలు, ప్రతి ఆరు నెలలకోసారి హెచ్ఐవీ పరీక్షలు చేసి హెచ్ఐవీ సోకుండా జాగ్రత్తలు, సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. హెచ్ఐవీ కేసులు ఉన్న 40గ్రామాల్లో లింక్ వర్కర్స్ స్కీం ద్వారా అవగాహన, రిస్క్ ఉన్న వాళ్లను గుర్తించి వారికి హెచ్ఐవీ పరీక్షలు చేస్తున్నారు. మధ్యలో మందులు వాడకుండా ఉన్న 185మందిని గుర్తించి వారిని మందులు వాడే విధంగా అవగాహన కల్పించినట్లు అధికారులు తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. అందరి సహకారంతో మునుముందు జిల్లాను హెచ్ఐవీ రహిత జిల్లాగా మార్చుతాం. జిల్లాలో హెచ్ఐవీ పాజిటివ్ కేసులు తగ్గుముఖం పట్టాయి.

● పెండెం వెంకటరమణ సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

పసి ప్రాయంపై పసుపుతాడు

» నిర్మూలనకు చర్యలు చేపట్టినా మార్పు అంతంతే
» బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు
» కొనసాగుతున్న బాల్య వివాహాలు


అవగాహన కల్పిస్తున్న అధికారులు (ఫైల్)

బాల్యంలోనే వివాహం.. ఆపై పిల్లలు.. తర్వాత కుటుంబ బాధ్యతలు. బాలికలకు సరైన వయస్సు రాకుండానే వయస్సుకు మించిన బాధ్యతలు చేపడుతున్నారు. బాల్య వివాహాలు చేయడం నేరమని తెలిసినా సమాజంలో ఇంకా కొనసాగుతున్నాయి. పసి ప్రాయంపై పసుపుతాడు కట్టి వారిని సంసారం అనే ఊబిలోకి నెడుతున్నారు. బాల్య వివాహాలతో బాలికలు అనారోగ్యాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.
- ఆంధ్రజ్యోతి, సూర్యాపేట(కలెక్టరేట్)

బాధ్యత తీరుతుందనే ఉద్దేశంతో కొందరు తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేస్తున్నారు. దీంతో బాలికలు భవిష్యత్‌లో చాలా అనర్థాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. బాల్య వివాహాల నిర్మూలనకు మహిళా, శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగంలో ఆధ్వర్యంలో అనేక రకాలుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా మార్పు రావడం లేదు. బంధువులకు సంబంధించిన యువకుడు ఉన్నాడని ఇప్పుడు అతడితో వివాహం చేయకపోతే అతడు మరొకరిని వివాహం చేసుకుంటాడని, కుటుంబ పెద్ద ఆరోగ్యం సరిగాలేదని ఇలాంటి కారణాలతో బాల్య వివాహాలు చేస్తున్నారు. గతంతో పోలిస్తే కొంతమేర బాల్య వివాహాలు తగ్గినప్పటికీ ఇంకా బాల్య వివాహాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి.

అవగాహన కార్యక్రమాలు..

బాల్య వివాహాల నిర్మూలనకు మహిళా, శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని విద్యాసంస్థలు, గ్రామాలు, కాలనీల్లో బాల్య వివాహాలపై కళాజాతా ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తు న్నారు. అయినప్పటికీ ఇంకా కొంత మంది ప్రజల్లో మార్పు రావడం లేదు. సూర్యాపేట జిల్లాలో ఈ ఏడాదిలో బాలల పరిరక్షణ కమిటీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 40 బాల్య వివాహాలను అడ్డుకు న్నారు. బాల్య వివాహాలు జరుగుతున్న విషయాలను సంబంధిత శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు ముందస్తుగా సమాచారం సేకరిస్తున్నారు. అనంతరం బాల్య వివాహం జరిపించే ఇరు కుటుంబాల వారికి అవగాహన కల్పిస్తున్నారు. కొంత మంది బాల్య వివాహాల విషయాలను బయటకు తెలియకుండా చేస్తున్నారు.

అలాంటి సమయాల్లో బాల్య వివాహం జరుగుతున్న విషయం తెలిసిన వెంటనే అధికారులు వివాహం జరిగే ప్రదేశం వద్దకు ఆ వివాహాన్ని అడ్డుకుంటున్నారు. బాల్య వివాహాలను నిరోధించేందుకు గ్రామస్థాయి నుంచి మండల, డివిజన్, జిల్లాస్థాయి కమిటీలు ఉన్నాయి.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం. 18ఏళ్ల లోపు యువతులు, 21 ఏళ్లలోపు యువకులకు వివాహాలు చేయకూడదు. బాల్య వివాహాలు చేస్తే దానికి సంబంధించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. బా ల్య వివాహాలతో యువతులు అనారోగ్యానికి గురి కానున్నారు. ఎక్కడైనా బాల్య వివాహం జరిగే అవకాశం ఉన్నా, జరుగుతున్నా వెంటనే డయల్-100, సెల్:7901690381కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి.
- నర్సింహ్మారావు, సూర్యాపేట జిల్లా సంక్షేమాధికారి.

బాల్య వివాహాలతో అనారోగ్యాలు

బాల్య వివాహాలతో బాలికలు అనారోగ్యాలకు గురి కానున్నారు. చిన్న వయస్సులో వివాహమై గర్భం దాల్చితే తల్లి, బిడ్డలకు ప్రమాదం పొంచి ఉంటుంది. మాత, శిశు మరణాలు, పుట్టిన పిల్లలు తక్కువ బరువుతో ఉండడం, పౌష్టికాహార లోపం, రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. 18ఏళ్ల లోపు వివాహం చేసుకున్న బాలికలు ఎక్కువగా గృహ హింసను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం. బాల్య వివాహ నిరోధక చట్టం-2006 ప్రకారం 18ఏళ్లలోపు ఉన్న ఆడ పిల్లలకు, 21 ఏళ్లలోపు ఉన్న యువకులకు వివాహం చేయడం చట్టరీత్యా నేరం. బాల్య వివాహం జరిపించినా, నిర్వహించినా, ఆధ్వర్యం వహించినా, ప్రోత్సహించిన వారికి కనీసం రెండేళ్ల జైలు శిక్ష లేదా రూ.లక్ష జరిమానా విధించనున్నారు.

నేడు అయ్యప్ప మాలధారుల గిరిప్రదక్షిణ

యాదగిరిగుట్ట, నవంబరు 30(ఆంధ్రజ్యోతి):యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో సోమవారం ఏకాదశి పర్వదినాన అర్చకులు లక్షపుష్పార్చన వైభవంగా నిర్వహించనున్నారు. అయ్యప్ప మాలధారుల గిరిప్రదక్షిణ చేయనున్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొననుండగా మాలధారుల కోరిక మేరకు తెల్లవారుజామున 5 గంటలకు వైకుంఠద్వారం వద్ద ప్రత్యేక పూజలు చేసి హారతి నివేదించి ప్రదక్షిణ చేపట్టనున్నారు. సుమారు రూ. 3 లక్షల విలువ గల 230 కిలోల లడ్డూ ప్రసాదం అయ్యప్ప మాలధారులకు ప్రసాద వితరణ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా తరలిరానున్న 20 నుంచి 30వేల మంది మాలధారుల కోసం ఆదివారం రాత్రి నుంచి కొండకింద పాత గోశాల డార్మెంటరీ హాల్, కల్యాణ మం డపం, కొండపైన డార్మెంటరీ హాల్‌లో వసతికి బస చేసేందుకు ఈవో ఆదేశాల మేరకు దేవస్థానం అధికారులు కేటాయించారు. క్షేత్రానికి అభిముఖంగా అయ్యప్ప కొండపై స్వాములకు అల్పాహారం, మంచినీళ్లు అందించేందుకు అయ్యప్ప సేవ వసతి ఏర్పాట్లు చేయనుంది.

గుండెలోని బాధ.. ఏమని చెప్పను

● రావులపెంటలోని కోట బురుజు ఆవేదన
● చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి బీటలు వారుతున్నా పట్టింపు కరువు


వేపచెట్టు పెరగడంతో బీటలువారి కూలడానికి సిద్ధంగా ఉన్న కోటబురుజు

నేను మీ కోట బురుజును. నిజాం పరిపాలనలో రజాకారుల ఆకృత్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రకు నిలువెత్తు సాక్ష్యం నేను. నేటికీ మీ గ్రామంలో మీ కళ్లెదుటే దర్శనమిస్తోన్నా నన్నెవరూ పట్టించుకోవడం లేదు. పిచ్చి మొక్కలు, వేపచెట్టు వేర్లు నా గుండెను చీల్చుకొని వెళ్తున్నాయి. బాధను భరిస్తూనే అనేక చారిత్రక పోరాట ఘట్టాలను గుర్తుచేస్తా. కూలిపోయే దశలో ఉన్న నన్ను ఎవరూ పట్టించుకోవడం లేదు. గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు చల్లా సీతారాం రెడ్డి, పోలెబోయిన గోపయ్య, మట్టయ్య, ధరణి కోట సుబ్బయ్య, అవిరెండ్ల ఎల్లయ్య, జిన్నె పెద్ద సత్తిరెడ్డి, జిన్నె చిన్న సత్తిరెడ్డి, గుంటి వెంకటనర్సయ్య, పుట్ట ఎల్లయ్య, పెద్దిరెడ్డి వెంకట్రాంరెడ్డి, అవిరెండ్ల రామచంద్రయ్య, దొంతిరెడ్డి చెన్నారెడ్డిల పోరాట ధీరత్వాన్ని నేను ప్రత్యక్షంగా చూశా. అలాంటి పోరాట యోధులు పురుడు పోసుకున్న నాటి తోపుచర్ల ఫిర్కాలోని రావులపెంట గ్రామంలో ఉన్న నా బాగోగులు ఎవరూ పట్టించుకోవడం లేదు. కూలిపోయే దశకు చేరుతున్న నన్ను కాపాడి ఈ బురుజు చరిత్రను నేటి తరానికి చెప్పాలి. నేను కాలగర్భంలో కలిసిపోకముందే కాపాడుకోండి.

● (ఆంధ్రజ్యోతి-వేములపల్లి)

యాదగిరిగుట్టలో శాస్త్రోక్తంగా నిత్యపూజలు

● స్వామి వారిని దర్శించుకున్న సుమారు 45వేల మంది భక్తులు
● నిత్యాదాయం రూ. 48.99 లక్షలు

యాదగిరిగుట్ట, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఆదివారం నిత్య పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సుప్రభాత సేవతో స్వామి,అమ్మవార్లను మేల్కొపిన అర్చకులుపూజలు సంప్రదాయరీతిలో చేపట్టారు. గర్భాలయంలో స్వయంభువులకు అభిషేకం, అర్చనలు, ప్రాకార మండపంలో హోమం, నిత్య కల్యాణోత్సవ పర్వాలు వైభవంగా చేపట్టారు. పాతగుట్టలోనూ స్వామిఅమ్మవార్లకు నిత్య పూజలు ఘనంగా చేపట్టారు. శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారికి నిత్యపూజలు, రుద్రహవన పూజలు, శైవాగమరీతిలో జరిపారు. రాత్రి మహానివేదన, శయనోత్సవాలతో ఆలయ ద్వారబంధనం చేశారు.


ఆలయ ఉత్తర తిరువీధిలో భక్తుల కిటకిట

పోటెత్తిన భక్తులు

స్వామివారిని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. వారాంతపు సెలవు దినం ఆదివారం కావడంతో ఇష్ట దైవాలను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో వాహనాలపై తరలివచ్చారు. భక్తులు వచ్చిన వాహనాలతో కొండపైన, కింద పార్కింగ్ ప్రదేశాలు నిండిపోయింది. కొండపైన బస్టాండ్ ప్రాంగణం వాహనాల పార్కింగ్‌తో వాటి మధ్య నుంచి బస్సులు ఎక్కేందుకు భక్తులు (ప్రయాణికులు) ఎగబడ్డారు. కొండకింద బస్టాండ్, గరుడ, రామానుజ సర్కిళ్ల వద్ద భక్తులు బస్సుల కోసం నిరీక్షించారు. సుమారు 45 వేల మంది భక్తులు స్వామిఅమ్మవార్ల దర్శనానికి రాగా ప్రత్యేక దర్శనం గంట, ధర్మదర్శనం రెండు గంటల సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. క్యూకాంప్లెక్స్, క్యూలైన్లు, తిరువీధులు, ప్రాకార మండపాలు భక్తులతో ఉదయం నుంచి రాత్రి వరకు పోటెత్తాయి. ఉదయం, సాయంత్రం బ్రేక్ దర్శనాలు, మధ్యాహ్నం (ఆరగింపు) కలిపి మూడు గంటల పాటు భక్త లు క్యూలైన్లల్లో వేచి ఉన్నారు. చంటి పిల్లల తల్లులు, వృద్ధులు, మహిళలను బ్యాటరీ వాహనాల్లో దివ్యాంగులను లిఫ్ట్ ద్వారా తూర్పు తిరువీధికి తరలించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 48,99,878 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు. కాగా, ప్రతి వారం నిర్వహించే సంగీత సభల్లో భాగంగా శ్రీకాశీనాథ్ (గద్వాల) పార్వతి కల్యాణం హరికథ, సిరి కూచిపూడి నృత్యాలయం (భువనగిరి) భవానీ కూచి పూడి నృత్యం ప్రదర్శించారు.


సుదర్శన నారసింహ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

భక్తుల ఇబ్బందులపై ఈవో ఆరా

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి. ఆలయం, మాడవీధుల్లో పరిశీలిస్తున్న క్యూలైన్లల్లో భక్తులకు కలుగుతున్న ఇబ్బందులు గురించి ఈవో ఎస్. వెంకట్రావు నేరుగా అడిగి తెలుసుకున్నారు. భక్తులకు కావాల్సిన సదుపాయాలపై కూడా ఈవో భక్తులను ఆరా తీశారు. ఆయన వెంట డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవో గజ్వేల్లి రఘు, ప్రతాప నవీన్‌కుమార్‌శర్మ తదితరులు ఉన్నారు.

అన్నదాన సత్ర భవనం ప్రారంభం

యాదగిరిగుట్ట, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి భక్తులకు నిత్యాన్నదాన సత్ర భవనం ఆదివారం ప్రారంభించారు. ఉదయం 11.42 గంటలకు ప్రధానార్చకుడు భట్టర్ సురేంద్రాచార్యులు, వేద పండితుల బృందం వేద మంత్ర పఠనాలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాలతో దాత కుటుంబసభ్యులతో కలిసి నిరాడంబరంగా ప్రారంభించారు. అంతకు ముందు సత్యదేవుని వ్రతం నిర్వహించిన దాత కుటుంబ సభ్యులు ప్రారంభోత్సవం తర్వాత అన్నప్రసాద వితరణ చేశారు. సుమారు 2.27 ఎకరాలు కేటాయించగా 1.20 ఎకరాల్లో 2021 సంవత్సరంలో ప్రారంభించి నూతన భవనం నిర్మించారు. సుమారు రూ.23 కోట్లతో వైటీడీఏ ఆధ్వర్యంలో నిర్మించిన అన్నదాన సత్ర భవనం రూ. 14 కోట్లు దాత వేగేశ్న ఫౌండేషన్ అనంత కోటీరాజు, వైటీడీఏ, దేవస్థానం రూ.9 కోట్లతో నిర్మించగా దాత చేతుల మీదుగా ప్రారంభించారు. కొత్త భవనంలో రెండు డైనింగ్, రెండు వెయిటింగ్ హాళ్లు, 12 స్టోరు గదులు, కేటాయించిన భూమిలో 25శాతం వంటల గది నిర్మించారు. ఆలయ అధికారులు కుర్చీలు, టేబుళ్ల ఏర్పాటు చేయగా అరటి ఆకుల్లో అన్న ప్రసాద వితరణ దాత ప్రారంభించారు. భవన ఆవరణలో ప్రత్యేకంగా జల ప్రసాదం కూడా అధికారులు అందుబాటులోకి తెచ్చారు. ఈ క్షేత్రమందు తొలుత 200 మందితో ప్రారంభించిన అన్నదాన పథకం 500 మందికి చేరింది. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు వెయ్యి నుంచి 1,500ల మంది, అత్యాధునిక సౌకర్యాలతో 2 నుంచి 5వేల మంది అన్నదాన స్వీకరణ సౌకర్యం ఉంది.


అన్నప్రసాదం వడ్డిస్తున్న దాత వేగేశ్న అనంత కోటిరాజు, చిత్రంలో ధర్మకర్త నరసింహమూర్తి, ఈవో వెంకట్రావు

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

● నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్


వెలిమినేడులో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

చిట్యాలరూరల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా గ్రామస్థులందరూ సహకరించాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ కోరారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో సుంకెనపల్లి, ఏపూర్, గుండ్రాంపల్లి గ్రామస్థులకు ఆదివారం చిట్యాల పోలీసుల ఆధ్వర్యంలో ఎన్నికల దృష్ట్యా ఆయా గ్రామాల్లో ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా పోటీచేసే అభ్యర్థులు, నాయకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. నాయకులు గాని, అభ్యర్థులు గాని ఓటర్లను ఓట్లను మాత్రమే కోరాలని ఎలాంటి బెదిరింపులకు ప్రలోభాలకు పాల్పడడం గురి చేయవద్దని సూచించారు. ఎన్నికల్లో ఎవరైనా ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చట్టప్రకారం తగిన చర్యలు తప్పవని ఎన్నికల నిబంధనలు కఠినంగా ఉంటాయని అందరూ తెలుసుకోవాలన్నారు. మీ గ్రామాల్లో మీకు నచ్చిన నాయకుడిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకుంటే గ్రామాలు సమస్యలు లేకుండా ఉంటామని అభివృద్ధిపథంలో ముందుకెళ్తాయన్నారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి సీఐ కైగూరి నాగరాజు, చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్, పోలీస్ సిబ్బంది, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

తలెత్తుకుని జీవించేలా చేసేది విద్యే

విద్యార్థులు తలదించుకుని చదివితే తలెత్తుకుని జీవించేలా చేసేది విద్య ఒక్కటేనని ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. వెలిమినేడులో నిర్వహించిన నాతి లక్ష్మీ నర్సింహ (ఎన్ఎల్ఎన్) ఫౌండేషన్ 20వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్రేరణ(మోటివేషన్) కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు సలహాలిచ్చారు విద్యార్థులు, యువత జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు వెళ్లాలన్నారు. ప్రస్తుత రోజుల్లో గంజాయి, డ్రగ్స్‌లాంటివి విద్యార్థులకు ఎంతో ఇబ్బందికి గురిచేస్తున్నాయని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఫౌండేషన్ ఫౌండర్ ఎస్ఆర్ఐ నాతి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ ప్రాంతానికి విద్యార్థులకు ఔచేయూతనందించాలనే సంకల్పంతో తమ తల్లిదండ్రుల పేరిట స్థాపించిన ఫౌండేషన్ ద్వారా పలు కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో నల్లగొండ ఎకనామిక్ ఫోరం ఫౌండర్ డాక్టర్ అక్కనపల్లి మీనయ్య, ది మిషన్ ఫౌండర్, ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్, నాతి కాటమయ్య, నాతి పాండు, నాతి స్వామి, డాక్టర్ పబ్బు దేవేందర్‌గౌడ్, గోలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణగిరిలో భక్తుల రద్దీ

భువనగిరి టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : భువనగిరి శివారులోల స్వర్ణగిరి క్షేత్రంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొన్నది. తెల్లవారుజాము నుంచి రాత్రి ఆలయ ద్వారబంధనం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. నిత్య ఆరాధన, కల్యాణోత్సవం, ఘనంగా నిర్వహించారు. భక్తుల అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మీ హవనం జరిపారు. ఉత్సవ మూర్తులకు తిరువీధి సేవ నిర్వహించారు. జల నారాయణుడికి అభిషేక పూజలు చేశారు.


జల నారాయణుడికి పూజలు చేస్తున్న అర్చకులు

కబడ్డీ పోటీల్లో శాలిగౌరారం జట్టుకు ప్రథమ బహుమతి


జిల్లా బాలికల కబడ్డీ జట్టుతో పీడీ బొడ్డు మల్లేష్

శాలిగౌరారం, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): నల్లగొండలోని మేకల అభినవ స్టేడియంలో నిర్వహించిన పీఎంశ్రీ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాల్లో భాగంగా అండర్- 17 విభాగంలో శాలిగౌరారం మండలం వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్ బాలికల జట్టు జిల్లా మొదటి బహుమతి సాధించిందని ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన క్రీడాకారులను పీడీ బొడ్డు మల్లేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయ రహదారిపై వాహనాల రద్దీ


కొర్లపహాడ్ టోల్‌ప్లాజా నుంచి వెళ్తున్న వాహనాలు

కేతేపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్, విజయవాడ 65వ నంబరు జాతీయ రహదారిపై ఆదివారం వాహనాల రద్దీ నెలకొంది. సెలవుల నేపథ్యంలో గత శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం ఉదయం వరకు హైదరాబాద్, ఏపీల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసేవారు వారి సొంత వాహనాల్లో తమ స్వస్థలాలకు వెళ్లారు. సెలవు ముగియడంతో వారంతా తిరిగి తమ స్వస్థలాల నుంచి హైదరాబాద్‌కు, ఏపీలోని వివిధ ప్రాంతాలకు ఆదివారం తిరుగు ప్రయాణమయ్యారు. దీంతో ఉదయం నుంచి హైవేపై నామమాత్రంగా వాహన రద్దీ ఉన్నా ఇరువైపులా వెళ్లే వాహనాలతో ఆదివారం సాయంత్రానికి రద్దీ భారీగా పెరిగింది. రహదారి వెంట గ్రామాలుగా ఉన్న చీకటిగూడెం, కేతేపల్లి, కొర్లపహాడ్‌ల్లోని జంక్షన్‌ల వద్ద హైవేను దాటేందుకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

సాగర్‌ను సందర్శించిన రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్

నాగార్జునసాగర్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌ను ఆదివారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కందుల చంద్రారెడ్డి ఆదివారం సందర్శించారు. జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు లాంచీలో చేరుకొని అక్కడ మ్యూజియం, బౌద్ధ మత స్తూపాలు, నమూనాలు తిలకించారు. అనంతరం సాగర్ ప్రధాన డ్యాం, ప్రధాన జలవిద్యుత్ కేంద్రాన్ని తిలకించారు. సాయంత్రం బుద్ధవనాన్ని సందర్శించారు. కార్యక్రమంలో బుద్ధవనం ఈవో శాసన, ఆర్ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, పర్యాటక శాఖ గైడ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


అదనపు కలెక్టర్ చంద్రారెడ్డికి బుద్ధవనం బ్రోచర్‌ను అందిస్తున్న ఈవో శాసన

ఎంజీయూలో సాహిత్య మహోత్సవం

నల్లగొండ, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఆదివారం నడు కవి, ప్రొఫెసర్ బెల్లి యాదయ్యకు సంబంధించిన సాహిత్య మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీసీ ఖాజా, అల్తాఫ్ హుస్సేన్, ప్రొఫెసర్ ఖాసీం, సుద్దాల అశోక్, తేజ పాల్గొన్నారు.

సనాతన ధర్మంపై హిందువులు బాధ్యతతో మెలగాలి

● ఓయూ పూర్వ తెలుగుశాఖ విభాగాధిపతి ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి


ఆధ్యాత్మిక సమ్మేళనంలో మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

నార్కట్‌పల్లి, నవంబరు 30,(ఆంధ్రజ్యోతి): సనాతన ధర్మంపై హిందువులు బాధ్యతతో మెలగాలని ప్రముఖ సాహితీవేత్త, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ తెలుగు విభాగాధిపతి ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. భగవద్గీతను ప్రతీ ఒక్కరూ తమ నిజ జీవితంతో అన్వయించుకోవాలని సూచించారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టులో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త రేగట్టె గోపాల్‌రెడ్డి, శ్రీ గోపాలగీతా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆధ్యాత్మిక సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హిందూ మతం కేవలం విశ్వాస మతమే కాదని అది సమాజానికి జ్ఞాన విజ్ఞానాన్ని అందించే సమున్నత సాధనమన్నారు. భగవద్గీతను ప్రతీ వ్యక్తి తమ నిత్యజీవితంలో ఎలా అన్వయించుకోవాలో ఆయన భక్తులకు వివరించారు. సమాజానికి ఎన్నో జీవిత సత్యాలకు దిక్సూచిగా నిలిచిన రామాయణం, భగవద్గీత లాంటి కావ్యాలను ప్రతీ హిందువు తప్పనిసరిగా చదవడమే కాకుండా ఆచరణలో పెట్టాలని వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. సమ్మేళనంలో సినీ గేయరచయిత వెనిగళ్ల రాంబాబు, కవి, రచయిత నలవోలు నర్సింహారెడ్డి, పసునూరి జనాభాయి, రేగట్టె జగదీశ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, జినుకుల చంద్రయ్య, గంట మల్లేశం, గుంటోజు శ్రీధర్, మీలా కిశోర్‌కుమార్, అందోజు నర్సింహాచా రి, చొల్లేటి శ్రీనివాసాచారి, జక్కుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి షూటింగ్‌లో రాణిస్తున్న అక్కాతమ్ముడు


యామిని, ముకేష్

కొండమల్లేపల్లి, నవంబరు 30 ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మం డలం అంగడిపేట గ్రామానికి చెందిన అక్కాతమ్ముడు వేముల యామిని, ముకేష్ జాతీ య స్థాయి షూటింగ్ పోటీల్లో రాణిస్తున్నారు. వేముల ఆంజనే యులు, అంజలి దంపతుల కుమార్తె యామిని, కుమారుడు ముకేష్. యామిని మహాత్మా జ్యోతిబాపూలే హాస్టల్ హైదరాబాద్‌లో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నది. ముకేష్ కొండమల్లేపల్లిలోని శ్రీ కృష్ణవేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. వీరిద్దరూ మండల, జిల్లా, సౌత్ జోన్, ఓపెన్ ఇండియా షూటింగ్ ఛాంపియన్‌షిప్-2025లో పాల్గొని విజయాలు సాధించారు. పోతుల శ్రీనివాస్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. వీరికి ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాల సెక్రెటరీ సైదులు, కృష్ణవేణి ప్రతిభ పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ సహకారం అందిస్తున్నారు. ఇండియన్ టీమ్‌లో చేరి ప్రతిభ చాటాలన్నది తమ ఆశయమని యామిని, ముకేష్ తెలిపారు.

సంచార సంజీవని



ప్రసవ వేదనతో 108 అంబులెన్స్‌లో పండంటి బిడ్డకు పురుడుపోసిన టెక్నీషియన్ (ఫైల్)

- క్షతగాత్రులకు వరం '108'
- ఆర్తుల ప్రశంసలందుకుంటున్న అంబులెన్స్‌లు
- 24 గంటలూ అందుబాటులో సిబ్బంది

నార్కట్‌పల్లి, నవంబరు 30, (ఆంధ్రజ్యోతి): కుయ్...కుయ్...మంటూ వినిపించే ఆ అంబులెన్స్ కూత క్షతగాత్రుల జీవితాలకు భరోసా కల్పిస్తున్నాయి. తక్షణ వైద్య సేవలు పొందాల్సిన బాధితులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాపాయం నుంచి కాపాడుతున్నాయి. మెడికల్ పరిభాషలో చెప్పాలంటే 'గోల్డెన్ అవర్'లో క్షతగాత్రులు లేదా అత్యవసర వైద్యచికిత్స అవసరమయ్యే రోగులను ఆసుపత్రికి చేర్చి ఆయుష్షును పోస్తున్నాయి. వందలాది మంది ప్రాణాలను కాపాడే సంచార సంజీవనులుగా సేవలందిస్తూ 108 అంబులెన్స్‌లు ప్రజల మన్ననలను అందుకుంటున్నాయి. అనుకోని ప్రమాదంతో ఛిద్రమైపోతున్న బాధితుల జీవితాలను నిలబడేలా చేస్తున్నాయి. రాత్రీ పగలు అనే తేడా లేకుండా ఎవరికైనా రోడ్డు ప్రమాదమో...మరేదైనా ఆపదో సంభవిస్తే సమయానికి బంధువులైనా వస్తారో రారో తెలియదు కానీ వారికి సమాచారం అందిన వెంటనే ఆపద్బాంధవుల్లా వస్తారు. ఒక్కోసారి చేసే భోజనం మధ్యలోనే వదిలేసి వస్తారు. బాధితులకు చికిత్సతో సేవలందిస్తూ కంటి ముందున్న వైద్యనారాయణులుగా, ప్రాణదాతలుగా ప్రశంసలందుకుంటున్నారు 108 అంబులెన్స్ సిబ్బంది.

నల్లగొండ జిల్లాలో 29 అంబులెన్స్‌లు

రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన బాధితులు సకాలంలో ఆసుపత్రికి చేరలేక ప్రాణాలను కోల్పోతున్న పరిస్థితి. దీంతో 2007లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 108అంబులెన్స్‌లను ప్రవేశపెట్టారు. తొలుత ఎంపిక చేసిన ప్రాంతాల్లోనే ఇవి ఏర్పాటయ్యాయి. ఫోన్‌కాల్ రాగానే ప్రమాద స్థలికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి చేరుస్తున్నాయి. ఇందులో భాగంగానే నల్లగొండ జిల్లాలో 29అంబులెన్స్‌లను ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై మాత్రమే కాకుండా మారుమూల ప్రాంతాల్లో కూడా వీటిని అందుబాటులో ఉంచారు. ప్రతీ అంబులెన్స్‌కు ఇద్దరు చొప్పున పైలెట్, టెక్నీషియన్లు సేవలు అందిస్తున్నారు. ఈ అధునాతన 108 అంబులెన్స్‌లలో అత్యవసర వైద్య సమస్యలకు సంబంధించి ప్రథమ చికిత్స చేసే వ్యవస్థ ఏర్పాటై ఉంది.

ఏడాది కాలంలో 50 వేల మందికి సేవలు

ప్రసవ వేదనపడే వారికి పురుడు పోసి పండంటి బిడ్డలను వారి చేతిలో పెడుతున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడే వారికి తమ సేవలతో జీవగంజిని పోస్తున్నారు. కార్డియాక్ అరెస్టయితే సీపీఆర్ చేస్తూ ప్రాణాలను కాపాడేందుకు వారు శ్రమిస్తున్నారు. శ్వాసకోశ అందని వారికి ఆక్సిజన్ అందించి ఊపిరి పోస్తున్నారు. నల్లగొండ జిల్లాలోని 29 అంబులెన్స్‌ల ద్వారా ఏడాది కాల వ్యవధిలో సుమారు 50వేల మందికి సేవలందించారు. వీటిలో మెడికల్ కేసులకు సంబంధించి 35500 కేసులు, ప్రసూతి కేసులు 5400, రోడ్డు ప్రమాద బాధితులు 5260, గుండె సంబంధిత వ్యాధితో బాధపడేవారు 1430 మంది, శ్వాసకోశ సమస్యతో బాధపడే 2170 మందికి అంబులెన్స్‌లో సేవలందించారు.

24గంటలు అందుబాటులో 108 సేవలు



108 అంబులెన్స్‌లో 24 గంటలు అందుబాటులో ఉంటాయి. సగటున ప్రతీ 15 కిలోమీటర్‌కు ఒకటి చొప్పున అంబులెన్స్‌లు ఉన్నాయి. అంబులెన్స్‌లో పనిచేస్తున్న టెక్నీషియన్, పైలెట్‌లకు కూడా కాలానుగుణమైన శిక్షణ ఇస్తూ అప్రమత్తం చేస్తున్నాం. రాత్రీపగలు తేడా లేకుండా బాధితులకు సేవలందించడమే కర్తవ్యంగా సిబ్బంది సేవలందిస్తున్నారు. గతంతో పోలిస్తే అం బులెన్స్‌లలో కూడా కొంత అధునాతన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. 108 అంబులెన్స్ ద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడిన బాధితులు మా సిబ్బందిని చూసి దీవించినపుడు ఎంతో అనుభూతి పొందుతారు.

- మధు, మేనేజర్,108 అంబులెన్స్,నల్లగొండ

ముగిసిన నామినేషన్ల పరిశీలన

కనగల్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ఆదివారం ముగిసింది. ఆయా జీపీలకు సర్పంచ్ వార్డు స్థానాలకు అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను అధికారులు పరిశీలించి డబుల్ నామినేషన్లను తొలగించారు. డిసెంబరు 3న నామినేషన్ల ఉపసంహరణ, మధ్యాహ్నం అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని ఎన్నికల అధికారి (ఎంపీడీవో) వేద రక్షిత తెలిపారు. మండలంలోని జీఎడవల్లి గ్రామ సర్పంచ్‌అభ్యర్థి పర్సనబోయిన రామకృష్ణ నామినేషన్‌ను అధికారులు తమ పరిశీలనలో తొలగించారు. దీంతో అతను తన మద్దతుదారులతో గ్రామ పంచాయతీ వద్ద ఆందోళన చేపట్టగా పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళనను విరమింపజేయించారు. జిల్లా ఎన్నికల అధికారులకు అప్పీలు చేసుకోవాలని సూచించారు.

ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



కొంపెల్లి చీకటిమామిడి నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీదేవి

మునుగోడు రూరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి అన్నారు. మండలంలోని చీకడమామిడి, కొంపెల్లి నామినేషన్ క్లస్టర్ కేంద్రాలను ఆదివారం ఆమె పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మునుగోడు మండలంలోని 28 గ్రామపంచాయతీల్లో 237సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. 244 వార్డులకు గాను 707 మంది నామినేషన్ వేశారు. అత్యల్పంగా జక్కలవారిగూడెంలో ముగ్గురు నామినేషన్ దాఖలు చేశారు. మునుగోడు మండల కేంద్రంలో 14వార్డులకు 89 మంది వార్డు సభ్యులు అత్యధికంగా నామినేషన్ వేశారు. చొక్కలవారిగూడెంలో 8 వార్డులకు 8 మంది వార్డు సభ్యులుగా అత్యల్పంగా నామినేషన్ దాఖలు చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కట్టంగూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో అంబటి అంజయ్య అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని ఆదివారం ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వంట పాత్రలను పరిశుభ్రంగా చేసుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి 100శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట పాఠశాల సిబ్బంది ఉన్నారు.

దైవభక్తిని పెంపొందించుకోవాలి



కట్టంగూరులో జరిగిన మండల పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూరు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండల కేంద్రంలోని శివాంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం శివస్వాములు నిర్వహించిన మహా మండల పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, నాయకులు ఐతగోని నర్సింహ, గద్దపాటి దానయ్య, వీరస్వామి, మిట్టపల్లి శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల పరిశీలన పూర్తి



చిట్యాల మండలం నేరడలో నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

చిట్యాలరూరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా చిట్యాల మండలంలో మూడు రోజులు అభ్యర్థులు నామినేషన్లు జోరుగా దాఖలు చేశారు. మండలంలోని 18 గ్రామాలకు 6 క్లస్టర్లలో 150 సర్పంచ్ స్థానాలకు, 595 వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల చివరిరోజున రాత్రి వరకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసేందుకు క్లస్టర్ కేంద్రాల వద్ద పడిగాపులు కాశారు. నామినేషన్లు గ్రామాల వారీగా ఏపూర్‌లో సర్పంచ్ స్థానానికి 6, వార్డు సభ్యులకు 28, ఆరెగూడెంలో సర్పంచ్‌కి 10, వార్డుసభ్యులకు 24, బొంగోనిచెర్వులో సర్పంచ్‌కి 3, వార్డుసభ్యులకు 15, బోయగుబ్బలో సర్పంచ్‌కి 9, వార్డుసభ్యులకు 22, చిన్నకాపర్తిలో సర్పంచ్‌కి 13, వార్డుసభ్యులకు 40, ఎలికట్టెలో సర్పంచ్ 4, వార్డుసభ్యులకు 27, గుండ్రాంపల్లిలో సర్పంచ్ 12, వార్డుసభ్యులకు 81, నేరడలో సర్పంచ్ 10, వార్డుసభ్యులకు 16, పెద్దకాపర్తిలో సర్పంచ్ 14, వార్డుసభ్యులకు 44, పేరేపల్లిలో సర్పంచ్ 7, వార్డుసభ్యులకు 23, పిట్టంపల్లిలో సర్పంచ్ 5, వార్డుసభ్యులకు 21, సుంకెనపల్లిలో సర్పంచ్ 4, వార్డుసభ్యులకు 24, తాళ్ళవెల్లంలలో సర్పంచ్ 9, వార్డుసభ్యులకు 33, ఉరుమడ్లలో సర్పంచ్ 10, వార్డుసభ్యులకు 48, వనిపాకలలో సర్పంచ్ 12, వార్డుసభ్యులకు 25, వెలిమినేడులో సర్పంచ్ 12, వార్డుసభ్యులకు 79, వేంబావిలో సర్పంచ్ 5, వార్డుసభ్యులకు 17, వట్టిమర్తిలో సర్పంచ్ స్థానానికి 5, వార్డుసభ్యులకు 28మంది నామినేసన్లు దాఖలు చేశారు.



కేతేపల్లి క్లస్టర్‌లో నామినేషన్ పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

సర్పంచ్ అభ్యర్థులు 123, వార్డు సభ్యులు 559 ఖరారు

అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను ఆదివారం ఆయా క్లస్టర్లలో ఆర్‌ఓలు, సిబ్బంది నామినేషన్లను పరిశీలించారు. మండలంలో 18 గ్రామాలకు 123 సర్పంచ్ అభ్యర్థులు, 180 వార్డులకు 559 అభ్యర్థుల నామినేషన్లను అధికారులు ఖరారు చేశారు.

మర్రిగూడ: మండలంలో సర్పంచ్ పదవి కోసం 155మంది అభ్యర్థులు అదేవిధంగా 471మంది వార్డుసభ్యులకు నామినేషన్లు వేశారు. మర్రిగూడ మండలంలో 18 గ్రామ పంచాయతీలు, 170 వార్డులు ఉన్నాయి. శనివారం నామినేషన్లు ముగిశాయి. అయితే 18 గ్రామ పంచాయతీల గాను సర్పంచ్ పదవుల బరిలో ఉండటం కోసం 155 మంది అభ్యర్థులు అదేవిధంగా 471మంది వార్డు సభ్యులకు నామినేషన్ వేసినట్లు జిల్లా ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో మున్నయ్య తెలిపారు.

కట్టంగూరు: మండలంలో 22 గ్రామపంచాయతీలకు 172 నామినేషన్లు సర్పంచ్ స్థానాలకు దాఖలయ్యాయి. 206 వార్డు స్థానాలకు 673 నామినేషన్లు దాఖలయ్యాయి. శనివారం రాత్రి పొద్దుపోయే వరకు నామినేషన్ల పర్వం కొనసాగింది. చివరి రోజు కావడంతో నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు ఆయా కేంద్రాల వద్ద భారీగా బారులు తీరారు. సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ కేంద్రాలకు చేరుకున్న వారికి అవకాశం కల్పించారు. అత్యధికంగా మునుకుంట్ల గ్రామ సర్పంచ్ స్థానానికి 13 మంది, అత్యల్పంగా మల్లారం గ్రామ సర్పంచ్ స్థానానికి ఇద్దరు, నారగూడెం 10, కట్టంగూరు 8, అయిటిపాముల 4, భాస్కర్లబాయి 4, బొల్లెపల్లి 8, చెరువుఅన్నారం 8, దుగినవెల్లి 4, ఈదులూరు 7, ఎరసానిగూడెం 5, గార్లబాయిగూడెం 4, ఇస్మాయిల్‌పల్లికి 8, కలిమెర 5, కురుమర్తి 4, ముత్యాలమ్మగూడెం 4, నల్లకుంటబోలు 4, నారెగూడెం 10, పామనగుండ్ల 3, పందనపల్లి 6, పరడకు 8, పిట్టంపల్లి 7, రామచంద్రపురం స్థానానికి 8 మంది సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. పలువురు అభ్యర్థులు రెండు సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు.

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో అభ్యర్థులు దాఖలు చేసిన పంచాయతీ ఎన్నికల నామినేషన్లను అధికారులు ఆదివారం స్ర్కూట్నీ చేశారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీల సర్పంచ్ పదవులకు 135 మంది, 160 వార్డులకు మొత్తం 457 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఈ నెల 27, 28, 29వ తేదీల్లో నిర్వహించిన నామినేషన్ల స్వీకరణలో చివరి రోజైన శనివారం ఒక్క రోజే సర్పంచ్‌కు 82 మంది, వార్డు సభ్యుల పదవులకు 382మంది నామినేషన్లు వేశారు. ఆయా పదవులకు మండలంలోని ఐదు క్లస్టర్లలో అభ్యర్థులు వేసిన నామినేషన్లను ఆదివారం పరిశీలించిన అధికారులు వాటిల్లో సక్రమంగా ఉన్న నామినేషన్లను ఆమోదించి సక్రమంగా లేని నామినేషన్లను తిరస్కరించారు. 16 గ్రామాల సర్పంచ్ పదవులకు వేసిన 135 నామినేషన్లలో 33 నామినేషన్లు డబుల్ సెట్ వేసినట్లు గుర్తించారు. సర్పంచ్ పదవులకు వేసిన నామినేషన్లు అన్నీ సక్రమంగా ఉన్నాయని తేల్చారు. అలాగే 160 వార్డులకు దాఖలైన 457 నామినేషన్లలో 34 నామినేషన్లు డబుల్ సెట్ నామినేషన్లుగా గుర్తించారు. కాసనగోడు పంచాయతీలోని 8వ వార్డుకు దాఖలైన ఒక నామినేషన్ సక్రమంగా లేకపోవడంతో తిరస్కరించిన అధికారులు మిగిలిన 456 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు తేల్చారు. స్ర్కూట్నీ అనంతరం మండలంలోని 16 సర్పంచ్ స్థానాలకు 135 నామినేషన్లు, 160 వార్డులకు 456 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు.

నార్కట్‌పల్లిలో డీసీఎం బీభత్సం

● యువకుడి దుర్మరణం ● డీసీఎం ఢీకొని తోపుడు బండ్లు ధ్వంసం ● చిరువ్యాపారులకు తీవ్ర నష్టం



రోడ్డు కిందకు దూసుకెళ్లి మొబైల్ షాపు వద్ద ఆగిన డీసీఎం

నార్కట్‌పల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అదుపు తప్పి దూసుకొచ్చిన ఓ డీసీఎం బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు కాగా ఓ ద్విచక్రవాహనం, చిరు వ్యాపారుల తోపుడు బండ్లు ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... నల్లగొండ నుంచి నార్కట్‌పల్లి పట్టణంలోకి ప్రవేశించిన ఓ డీసీఎం స్థానిక నల్లగొండ క్రాస్ రోడ్డు వద్ద ఎడమ వైపు తిరిగి బస్టాండ్ వైపునకు వెళ్లాల్సింది. కానీ అదుపు తప్పిన డీసీఎం నేరుగా క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు కిందకు దూసుకెళ్లి పక్కనే ఉన్న చిరు వ్యాపారుల తోపుడుబండ్లను, బైక్‌లను తోసుకుంటూ సంకీర్తన మొబైల్ షాపు వద్దకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంతో అక్కడే ఉన్న నార్కట్‌పల్లి పట్టణానికే చెందిన గుంటూరు అభిరాం(21) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. డీసీఎం దూసుకురావడంతో తాత్కాలిక పండ్ల దుకాణాలు, బైకు ధ్వంసమై అక్కడ భీతావహ వాతావరణం కనిపించింది. డీసీఎం డ్రైవర్‌కు కూడా స్వల్ప గాయాలవడంతో ఆసుపత్రికి తరలించారు.

'ప్రజల కోసం పనిచేసేవారిని ఎన్నుకోవాలి'



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు బండ శ్రీశైలం

చండూరు రూరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సీపీఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. మండల పరిధిలోని నెర్మట గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులను గెలిపించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఓటర్లు ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజల కోసం పనిచేసే మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, నాయకులు ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, బల్లెం కవిత, సైదులు తదితరులు పాల్గొన్నారు.

'అసంపూర్తి నామినేషన్లను తిరస్కరించాలి'

గట్టుప్పల, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నామినేషన్ పత్రాల్లో నిర్దేశించిన కాలాలు అసంపూర్తిగా నింపి, తప్పుడు తడకలతో అందజేసిన నామినేషన్లను తిరస్కరించాలని చండూరు మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు. ఆదివారం ఆయన ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టుప్పల మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన స్ర్కూట్నీలో భాగంగా అభ్యర్థుల వివరాలు వెల్లడించకుండా అన్ని నామినేషన్లను ఆమోదిస్తున్నారని అన్నారు. గట్టుప్పల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థి నామినేషన్ పత్రంలో అన్ని కాలాలు నింపకుండా ఎన్నో ఖాళీలు, తప్పుడు డిక్లరేషన్‌తో కూడిన పత్రాలు దాఖలు చేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరారు.

మద్యం దుకాణాలకు ఎన్నికల కిక్

(5వ పేజీ తరువాయి)

సమకూరనుంది. అదేవిధంగా నూతన సంవత్సరంలో జనవరి మొదటి వారం నుంచి సంక్రాంతి సీజన్ ప్రారంభంకానుంది. ఆ పండుగకు కూడా ఎక్సైజ్ శాఖకు భారీగా ఆదాయం సమకూరనుంది. భారీగా అంచనాల నేపథ్యంలో మద్యం షాపులకు అధిక మొత్తంలో స్టాక్‌ను పెంచే అవకాశాలు కూడా ఉన్నాయి.

రెండో విడత నామినేషన్లు షురూ..

(5వ పేజీ తరువాయి)

చెందిన ముగ్గురు వరకు పోటీలో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా వారితో సంప్రదింపులు జరిపి, వారిని బరిలో నుంచి తప్పించేలా ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానిక మండల అధ్యక్షులు, సీనియర్ పార్టీ నేతలతో తాము రంగంలోనే ఉంటామని ఖరాఖండిగా చెబుతుండటంతో తీవ్ర గందరగోళం నెలకొంటుంది. ఎలాగైనా నచ్చచెప్పేందుకు వారితో చర్చలు జరుపుతున్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే కఠినచర్యలు

కేతేపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం రూపొందించిన మోడల్ కోడ్ ఆఫ్‌ను అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కేతేపల్లి ఎస్‌ఐ సతీష్ హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సోషల్ మీడియాలో ఇష్టారాజ్యంగా పోస్టులు, వ్యాఖ్యలు చేయవద్దని తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లఘించే వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA::AT HYDERABAD
W.P.No. 21978 of 2025
Between:
Revalli Lingaiah... Petitioner
AND
The State of Telangana and others ... Respondents
To,
4. Ambati Anjaiah
Fisheries Development Officer/ Person-In-Charge Primary Fishermen Cooperative Society Munugodu(V & M), Nalgonda.
5. YataNarsimha, S/o. Venkanna
7. YataSrikanth, S/o. Chandraiah
11. YataNarsimha, S/o. Anjaiah
12. YataNaresh, S/o. Yadaiah
13. PittalaNaresh, S/o. Buchaiah
15. UpparaboinaNarsimha, S/o. Bakhaiah
16. PittalaBuchaiah, S/o. Bakaiah
17. PittalaSurender, S/o. Buchaiah
18. YataRamaswamy, S/o. Narasimha
19. YataYadaiah, S/o. Narasimha
21. YataVamshi, S/o. Venkaiah
23. YataSaidulu, S/o. Tirumalaiah
24. YataLingaiah, S/o. Venkaiah
27. Yata Ramesh, S/o. Yadaiah
28. YataVamsi, S/o. Ramaswamy
29. Bhatti Ganesh, S/o. Yadaiah
30. Bhatti Yadaiah, S/o. Peddalu
32. YataPeddaYadaiah, S/o. Tirumalaiah
33. ChinnaNarasimha, S/o. Gavuraiah
(Respondent Nos.4,5,7,11,12,13,15 to 19, 21,23, 24, 27 to 30, 32 and 33 R/o. Munugodu(V & M), Nalgonda District, Telangana)
Please take notice that the Petitioner herein filed W.P.No.21978/2025 praying the Hon'ble High Court to call for the records relating to the orders of the Cooperative Appellate Tribunal at Hyderabad in CTA 15/19 dt 30-08-2024 in confirming the order of Respondent No.2 dt.08-10-2018 in Proc.No. 3825/E2/2018, declaring it as null & void, consequently setting aside the same as illegal, arbitrary, unjust, contrary to the principles of natural justice and Articles 14 & 21 of the Constitution of India & Telangana Co-operative Societies Act 1964. The said W.P. has posted to 23-12-2025 for your appearance.
Kindly appear before this Hon'ble Court on 23-12-2025 at 10:30 AM, either in person or through an advocate, failing which the matter shall proceed ex-parte against you.
//BY ORDER//
RACHNA S.WADDEPALLI, Advocate
6-1-69/3 to 7, Flat No. 402, Sanman PMR Heights, Behind Ravindra Bharathi, Saifabad, Hyderabad - 04 Telangana Ph:9948826611

చంద్రగిరి విల్లాస్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక



నియామక పత్రాలు అందజేస్తున్న కమిటీ నాయకులు

రామగిరి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న చంద్రగిరివిల్లాస్ గ్రేటర్ కమ్యూనిటీ కాలనీ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షుడిగా పాలబిందెల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రూపని నరేష్, నాగేళ్ల ధనమ్మ, కార్యదర్శి ఎన్న మధుసూదన్‌రెడ్డి, ట్రెజరీ యేశమల్ల సత్యనారాయణ, జాయింత్ సెక్రటరీలుగా చింతరెడ్డి మల్లారెడ్డి, మేడి లింగస్వామి ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల కమిటీ నాయకులు మగ్యానాయక్, సాయికుమార్‌లు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీసభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కారు దగ్ధం

● మంటలు గమనించి కారులో నుంచి దిగిన ప్రయాణికులు



పూజిత హోటల్ వద్ద దగ్ధమైన కారు

నార్కట్‌పల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని ఓ కారు దగ్ధమైంది. ఈ ప్రమాదం జాతీయ రహదారిపై నార్కట్‌పల్లి మండల కేంద్రానికి శివారులో ఉన్న పూజిత హోటల్ వద్ద ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించి ప్రయాణికుల ద్వారా తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడకు చెందిన ఓ నలుగురు వ్యక్తులు కారులో హైదరాబాద్‌కు వెళ్తున్నారు. కారు ఇంజన్‌లో నుంచి మంటలు రావడం గమనించిన డ్రైవర్ కారును పక్కకు నిలపగా మిగతా ముగ్గురు కూడా కారు దిగారు. అదే సమయంలో మంటలు మరింత వ్యాపించగా ఆర్పే ప్రయత్నంలోనే మంటలు కారు చక్రాలకు పాకి, ఇంజన్ పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం


మునుగోడు రూరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి పదో తరగతి మిత్రులు ఆర్థిక సాయం అందజేశారు. చిట్యాల మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో 2004-05 10వ తరగతి చదువుకున్న మేడి యాదగిరి ఇటీవల తన స్వగ్రామైన ఊకొండి గ్రామంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆదివారం గ్రామానికి వెళ్లి యాదగిరి కుటుంబసభ్యులను కలిసి సానుభూతి వ్యక్తం చేశారు. మృతి చెందిన స్నేహితుడి ఇద్దరి కుమార్తెల పేర్లపైన రూ.60వేలు పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను కుటుంబసభ్యులకు అందజేశారు



ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను అందజేస్తున్న స్నేహితులు

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో..
'ఆంధ్రజ్యోతి'కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా! పత్రిక పంపిణీలో ఏమైనా అసౌకర్యం ఎదురైందా! మాకు సమాచారమివ్వండి.. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు. ACM - 9985411394
Nalgonda ACO - 9985410334, Nalgonda-1 ACO-9985 411407, Chandur SR - 9849337588, Chityala SR - 9010198664, Nakrekal SR - 9963624250, ,Kattangoor SR - 9963624250

*** గరిష్ఠం 26.5
కనిష్ఠం 16.0



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	580.60 (284.7452)	13,857	13,857
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.40 (4.30)	755.08	44.48
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.390 (43.045)	2,100	2,000

చికెన్ ధరలు | లైవ్ : రూ.130 | డ్రెస్ : రూ.210 | స్కిన్‌లెస్ : రూ.230

షురూ..

» మిర్యాలగూడ డివిజన్‌లో మొదలైన నామినేషన్లు
» రేపటి వరకూ నామినేషన్లకు గడువు
» 6వ తేదీన ఉపసంహరణ

గ్రామపంచాయతీ ఎన్నికల మరో ఘట్టం ప్రారంభమైంది. రెండో విడత నామినేషన్లు మొదలు కానున్నాయి. ఈ మేరకు జిల్లా యంత్రాంగం నోటిఫికేషన్ జారీ చేసింది. ఓ వైపు ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తుండగా, మరోవైపు పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డుసభ్యుల స్థానాలకు కైవసం చేసుకునేందుకు పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. పల్లెల్లో ఉదయం నుంచి రాత్రివరకు పార్టీల నేతలతో ఎన్నికల కోలాహలం నెలకొంది. ఏగల్లీలో చూసినా అభ్యర్థులపై చర్చించుకుంటున్నారు.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)



కట్టంగూరులో కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ

రెండో విడత నామినేషన్లు

జిల్లాలోని మిర్యాలగూడ డివిజన్‌లో రెండో విడత జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ఆదివారం నాడు మొదలైంది. ఈ నెల 2వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. మిర్యాలగూడ డివిజన్‌లో 10 మండలాల్లో 282 గ్రామపంచాయతీలు, 2418 వార్డు స్థానాలకు ఈ నెల 14న పోలింగ్ జరగనుంది. ఇకపోతే 3వ తేదీన నామినేషన్లను పరిశీలించనుండగా అదే రోజు చెల్లని నామినేషన్ల వివరాలను వెల్లడిస్తారు. 4వ తేదీన అభ్యంతరాలను స్వీకరించి మరుసటి రోజు 5వ తేదీన అభ్యంతరాలను పరిష్కరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు 6వ తేదీ వరకు గడువు ఉండగా, అదేరోజు బరిలో ఉన్న అభ్యర్థులను ప్రకటించి గుర్తులను కేటాయిస్తారు. ఇందుకు సంబంధించి అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఇకపోతే 14వ తేదీన ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించి, అదేరోజు ఫలితాలు లెక్కించి విజేతలను ప్రకటిస్తారు. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా ఆ రోజే జరగనుంది.

అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ శనివారంరాత్రి ముగిసింది. రెండో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికలో ప్రధాన పార్టీలు ఇంకా గందరగోళంలో ఉన్నాయి. గ్రామాల్లో పట్టు ఉన్న అభ్యర్థులను బరిలో దించేందుకు తర్జనభర్జన పడుతున్నారు. గ్రామంలో పట్టు ఉన్న స్వతంత్ర అభ్యర్థులకు పార్టీ కండువాలు కప్పి బరిలో నిలిపేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. గ్రూపులుగా సమావేశాలు నిర్వహిస్తూ, ఎవరు పోటీలో నిలిస్తే అనుకూలంగా ఉంటుందని చర్చించుకుంటున్నారు. వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు కూడా చాలా మంది ఆసక్తి చూపుతున్నారు. యువత నుంచి పెద్దల వరకు పోటీకి సిద్ధమవుతున్నారు. ఒక్క వార్డులో ఒకే పార్టీకి..

- మిగతా 8 వ పేజీలో...

చివరికి ఎవరు బరిలో..

గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రధాన పార్టీలన్నీ కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. మెజార్టీ సర్పంచ్ స్థానాలను, ఉపసర్పంచ్, వార్డు స్థానాలను కైవసం చేసుకునేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. పల్లెల్లో యువత నుంచి పెద్దల వరకు ఎన్నికలపై రాత్రి, పగలు పోటీలో ఉండే అభ్యర్థులపై గ్రూపు ల వారీగా చర్చలు సాగిస్తున్నారు. ఎవరిని బరిలో దించితే బాగుంటుంది, వారి బలాబలాలపై ఆరా తీస్తున్నారు. ఎన్నికల్లో ఎవరు నిలబడుతున్నారు. ఎవరు పోటీకి సరైన వారు. ఎవరికి మద్దతు ఇవ్వాలి. అనే చర్చలు జోరుగా నడుస్తున్నాయి. పార్టీలు, కుల సంఘాల నాయకులు సమావేశాలు నిర్వహించి అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. చివరికి ఎవరు బరిలో ఉంటారు అన్న అంశాలపై కూడా నేతల్లో చర్చించుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఎవరికి మొగ్గుచూపుతారో అనే ఆసక్తి నెలకొంది. ఏదిఏమైనా వీలైనన్ని మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలన్న లక్ష్యంతో పార్టీలు ముందుకు సాగుతున్నాయి.

రెండో విడత

నామినేషన్ కౌంటర్ — 1వ రోజు

జిల్లా	30న సర్పంచ్‌కు	ఇప్పటివరకు మొత్తం	వార్డు స్థానాలకు	ఇప్పటివరకు మొత్తం
నల్లగొండ	163	163	156	156
సూర్యాపేట	67	67	38	38
యాదాద్రి	110	110	166	166
మొత్తం	340	340	360	360

రెండో విడతలో జరిగే మండలాలు ఇవే

మండలం	జీపీల సంఖ్య	వార్డుల సంఖ్య
అడవిదేవులపల్లి	13	108
అనుముల	24	202
దామరచర్ల	35	302
మాడ్గులపల్లి	28	238
మిర్యాలగూడ	46	394
నిడమనూర్	29	256
పెద్దవూర	28	244
తిరుమలగిరిసాగర్	35	288
త్రిపురారం	32	270
వేములపల్లి	12	116
మొత్తం	282	2418

అవగాహనతోనే నివారణ

హెచ్ఐవీ పాజిటివ్ కేసుల్లో స్వల్ప తగ్గుదల



జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం 1,549 మంది ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. రికార్డులకెక్కని మరికొంత మంది ఉంటారని లెక్కలు చెబుతున్నాయి. అవగాహనతోనే వ్యాధి నివారణ సాధ్యం. దంపతులతో పాటు అందరూ నైతిక విలువలు పాటిస్తేనే ఎయిడ్స్ శాశ్వత నివారణ సాధ్యమని చెబుతున్నారు. గర్భిణులు విధిగా హెచ్ఐవీ పరీక్షకు అంగీకరించాలి. ప్రభుత్వం సూచిస్తున్నట్లు కాబోయే జంట వివాహానికి ముందే హెచ్ఐవీ పరీక్షలు చేయించుకుంటే మంచిదని వైద్యులు పేర్కొంటున్నారు.

- (ఆంధ్రజ్యోతి-భువనగిరి టౌన్)

- వివరాలు 7లో

పసిప్రాయంపై పసుపుతాడు

నిర్మూలనకు చర్యలు చేపట్టినా మార్పు అంతంతే

బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు



బాల్య వివాహ నిరోధక చట్టం-2006 ప్రకారం 18 ఏళ్లలోపు ఆడ పిల్లలకు, 21 ఏళ్లలోపు ఉన్న యువకులకు వివాహం చేయడం చట్టరీత్యా నేరం. బాల్య వివాహం జరిపించినా, నిర్వహించినా, ఆధ్వర్యం వహించినా, ప్రోత్సహించినా, వారికి కనీసం రెండేళ్ల జైలు శిక్ష లేదా రూ.లక్ష జరిమానా విధిస్తారు. కానీ ఇవేమీ పట్టించుకోకుండా బాల్య వివాహాలు నిర్వహిస్తూనే ఉన్నారు. చిన్న వయస్సులో పెళ్లిళ్లతో బాలలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి, సూర్యాపేట (కలెక్టరేట్)

- వివరాలు 7లో

మద్యం దుకాణాలకు ఎన్నికల కిక్



» నేటి నుంచి కొత్త మద్యం దుకాణాలు ప్రారంభం
» వైన్స్ దుకాణాల యజమానుల్లో జోష్
» ఓట్ల వేటలో మద్యం పంపిణీ మామూలే
» డిసెంబరు నెలంతా మద్యానికి ఫుల్ డిమాండ్
» ఉమ్మడి జిల్లాలో 329 మద్యం దుకాణాలు

కొత్త మద్యం దుకాణాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 2025-27 సంవత్సరానికి సంబంధించి ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీని తీసుకరావటమే కాకుండా లాటరీ ప్రక్రియ ద్వారా దుకాణాలను కేటాయించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఉన్న లైసెన్స్‌ల గడువు నవంబరు 30తో ముగియడంతో కొత్త మద్యం దుకాణాలను డిసెంబరు 1నుంచి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. కొత్త మద్యం దుకాణాలు 2027 నవంబరు 30 వరకు రెండేళ్లపాటు నిర్వహించనున్నారు.

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

ఉమ్మడి జిల్లాలో మొత్తం 329 మద్యం దుకాణాలు ఉండగా, నల్లగొండ జిల్లాలో 154, సూర్యాపేట జిల్లాలో 93, యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 మద్యం దుకాణాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో ఈనెలలో మద్యం షాపుల్లో విక్రయాలు భారీగా ఉండే అవకాశాలున్నాయి. ఇప్పటికే మద్యం వ్యాపారులు డీడీలను కట్టి మద్యాన్ని తీసుకొని నూతన షాపులకు తరలించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సోమవారం పూజలు నిర్వహించిన అనంతరం విక్రయాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లుచేశారు. గత మూడు నాలుగు రోజులుగా పాత దుకాణాల్లో మద్యం ప్రియులకు తాము అనుకున్న బ్రాండ్ లభించకపోవడంతో ఏదో ఒక బ్రాండ్ కొనుగోలు చేసి తాగిన సందర్భాలూ ఉన్నాయి. పాత మద్యం దుకాణాలకు చివరి వారంలో మద్యం కేటాయింపులు నిలిపివేయడంతో వ్యాపారులు సైతం తమ దగ్గర ఉన్న నిల్వలను విక్రయించారు. అదేవిధంగా వైన్స్‌ల వెంట ఉన్న మాల్ట్‌లలో పెద్దఎత్తున కొనుగోలు చేసిన మద్యం ప్రియులు వైన్స్‌లలో అందుబాటులోలేని మద్యాన్ని బార్‌లలో కొనుగోలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే నామినేషన్ల స్వీకరణ ప్రారంభంకావడంతోపాటు ఈ నెల 17వరకు మూడు విడతలుగా పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకూ మద్యం విక్రయాలు పెద్దఎత్తున జరగనున్నట్లు తెలుస్తుంది. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ఖర్చులకు వెనకాడకుండా పల్లెల్లో మద్యాన్ని ఏరులై పారించనున్నారు. దీనికితోడు డిసెంబరు చివరి వారంలో 31వ తేదీన పాత సంవత్సరానికి వీడ్కోలు, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలు నిర్వహించుకోవడానికి మద్యాన్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేయనున్నారు. నూతన సంవత్సరం మొదటి వారం మొత్తం సెలబ్రేషన్‌లు జరుపుకోవడానికి మద్యం ప్రియులు ఉత్సాహం చూపనున్న నేపథ్యంలో ఆబ్కారీ శాఖకు భారీగా ఆదాయం...

- మిగతా 8 వ పేజీలో...

ఏ పంచాయితీ లేకుండా..

● ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాలు ఏకగ్రీవం

స్థానిక సంస్థల తొలి విడత ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాల్లో సర్పంచ్, వార్డుసభ్యుల పదవులు ఏకగ్రీవం అవుతున్నాయి. గ్రామస్థులు, నాయకులు పార్టీలకతీతంగా తీర్మానాలు చేసుకుంటున్నారు.

7

పల్లె పాలనకు 61 ఏళ్లు

● 1964లో తొలి ఎన్నికలు
● నాడు పరోక్షం.. నేడు ప్రత్యక్షం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1964లో పరోక్ష పద్ధతిలో తొలిసారి స్థానిక ఎన్నికలు నిర్వహించారు. ఓటర్లు వార్డు సభ్యులను ఎన్నుకుంటే వారు సర్పంచ్, ఉపసర్పంచ్‌ను ఎన్నుకునేవారు. 1976 తర్వాత ప్రత్యక్ష పద్ధతిన ఎన్నికలు జరుగుతున్నాయి.

బ్రాహ్మణులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

నల్లగొండ కల్చరల్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి):బ్రాహ్మణ సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం ఉండే విధంగా రాజకీయ పార్టీలు చూడాలని బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర నేతలు కొలనుపాక రవికుమార్, దేవి ప్రసాద్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఎంబీఆర్ ప్రాంగణంలో బ్రాహ్మణ వేల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు బ్రాహ్మణ సమాజం వెన్నంటే ఉండాలన్నారు. బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం లేని కారణంగా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. సమ్మేళనంలో బ్రాహ్మణ పరిషత్ జిల్లా, రాష్ట్ర నాయకులు మంత్రవాది శ్రవణ్‌కుమార్, రామారావు, నరసింహారావు, వేణుగోపాల్‌రావు, చకిలం సంధ్యారాణి, నీరజ, వాసుదేవశర్మ, రమణారావు, సుధాకర్‌రావు, ఆదిత్యశర్మ పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో సీపీఐ ఒంటరి పోరు

చండూరు, నవంబరు30 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల్లో సీపీఐ ఒంటరిగా పోటీ చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య తెలిపారు. చండూరులో సీపీఐ కార్యాలయం మాదగోని నర్సింహ భవన్‌లో ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలుస్తున్న కమ్యూనిస్టులకు పంచాయతీ ఎన్నికల్లో పట్టం కట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొండాపురం, పుల్లెం ల, కస్తాల, దోనిపాముల, బంగారిగడ్డ, జోగిగూడెం గ్రామ పంచాయితీల్లో సర్పంచ్‌లతో పాటు వార్డులకు తమ పార్టీ పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఐ అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు.

ఆపరేషన్ కగార్ రాజ్యాంగ విరుద్ధం

● *పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్*

నల్లగొండ టౌన్, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ కగార్ రాజ్యాంగ విరుద్ధమని పౌర హక్కుల సంఘం (సీఎల్‌సీ) రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని లయన్స్‌క్లబ్‌లో వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దర్శనం నర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మారేడుమిల్లి, రంపచోడవరం బూటకపు ఎన్ కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, ఆపరేషన్ కగార్‌ను విరమించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం అత్యంత పాశవికంగా ఆదివాసీలు, మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేస్తోందన్నారు. కోర్టులు, చట్టాలు ఈ విషయంలో జోక్యం చేసుకోకుండా అన్ని వ్యవస్థలను బీజేపీ విధ్వంసం చేసిందన్నారు. దేశంలో జరిగిన ఎన్‌కౌంటర్లన్నీ రాజ్యాంగ విరుద్ధమేనన్నారు. హిడ్మా ఆదివాసులకు హీరో అని, 20 కోట్ల ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని తెలిపారు. విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆర్.జనార్దన్, బీసీపీ రాష్ట్ర కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తన సొంత ఎజెండాను అమలు చేయడానికి దేశ సంపదను విదేశీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతోందన్నారు. పౌర, మానవ హక్కుల కమిషన్లు జోక్యం చేసుకొని మానవ హననాన్ని ఆపాలన్నారు. అడవులను కొల్లగొట్టి పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న బీజేపీ విధానాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి, సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత అనంత రెడ్డి, ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ సీహెచ్ సుధాకర్‌రెడ్డి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, టీజేఎస్ జిల్లా కార్యదర్శి నాగేశ్వర్‌రావు, సీపీఎం, సీపీఐ పట్టణ కార్యదర్శులు దండెంపల్లి సత్తయ్య, కేవీస్ రెడ్డి, హెచ్ఆర్ఎఫ్ నాయకులు గురుజీ, ఆదివాసీ పోరాట సంఘీభావ వేదిక నాయకులు రాములు, ఇందూరు సాగర్, రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు బొమ్మకంటి కొమరయ్య, మట్టిమనిషి పాండు రంగారావు, రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి చిరంజీవి, విద్య పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఆర్.విజయ్ కుమార్, భట్టు రామ చంద్రయ్య, పీవైఎల్ జిల్లా కార్యదర్శి బీవీ చారి, ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు బొంగారాల నర్సింహ, సీఐటీయూ నాయకులు అవుట రవీందర్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్, శంకర్, మురళి, పీడీఎస్‌యూ నాయకులు లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

మాజీ ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి

తిప్పర్తి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్రం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ చట్టం చేసిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ విద్యావిధానం 2020 ద్వారా విద్యారంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని మతపరమైనవిభజన విద్యార్థులలో కలిగించే అంశాలు అందులో ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులు సక్రమంగా పని చేయలేక విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టలేకపోతున్నారని అన్నారు. అందరికే ఓకే విద్య అందినప్పుడే సమాజ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కేంద్రం కార్పొరేట్ అనుకూల విధానాన్ని అనుసరించడంతో జీడీపీ 7.8 నుంచి 6.4 పడిపోయిందని గుర్తు చేశారు. ఈ ఏడాదికి నిరుద్యోగ రేటు 9.2 శాతం ఉందని అన్నారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావా రవి మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి విద్యకు 60 శాతం గ్రాంటును కేంద్రమే ఇవ్వాలన్నారు. పాఠశాలల్లో నూతన అడ్మిషన్లు తగ్గడానికి ప్రభుత్వ నిర్ణయాలే కారణమని విమర్శించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసాచారి, కార్యదర్శులు చిలుక రాజు రాములు, జి.నాగమణి, పెరుమాళ్ల వెంకటేశం, ఎడ్ల సైదులు, నల్ల నర్సింహ, నర్రా శేఖర్ రెడ్డి, పిన్నం వీరాచారి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

పత్రీజీ ధ్యాన మహాయాగాన్ని విజయవంతం చేయాలి



శాకాహార ర్యాలీ నిర్వహిస్తున్న సొసైటీ సభ్యులు

కొండమల్లేపల్లి, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ డిసెంబరు 21 నుంచి 31వ తేదీ వరకు పత్రీజీ ధ్యాన మహాయాగం విజయవంతం చేయాలని నిర్వాహక కమిటీ సభ్యులు దామోదర్‌రెడ్డి కోరారు. ఆదివారం పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పట్టణంలో శాకాహార ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం అన్మాస్పల్లి గ్రామంలో పత్రీజీ పిరమిడ్‌ధ్యాన కేంద్రంలో మహాయాగం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యానికి మించిన సంపద లేదని, శాకాహారం భుజించడం, నిత్యం ధ్యానం చేయడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలిపారు. సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు నీలా లక్ష్మయ్య, బచ్చు వెంకటేశ్వర్లు, నిర్వాహక కమిటి సభ్యులు జగదీష్‌రెడ్డి, శివకుమార్, గందె వెంకటయ్య, గాంధీ, సతీష్, పుష్ప, బచ్చు ధనలక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న నారి ఐలయ్య

దేవరకొండ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నారి ఐలయ్య అన్నారు. దేవరకొండలో ఆదివారం నిర్వహించిన సీపీఎం నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై సీపీఎం ప్రజలపక్షాన నిరంతరం పోరాడుతుందన్నారు. డబ్బులు, మద్యం, ప్రలోభాలు పెట్టే అభ్యర్థులను ఓడించాలన్నారు. గ్రామాలలోని ప్రజలు ఇప్పటికే పలు సమస్యలతో ఇబ్బందులుపడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిజాయితీ కలిగి సీపీఎం బలపర్చిన అభ్యర్థులను ఎన్నికలలో గెలిపించుకోవాలని ఆయన కోరారు.సమావేశంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు కంభాలపల్లి ఆనంద్, నాయకులు వెంకటయ్య, నాగరాజు, బిజిలి లింగయ్య, బుడిగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ
నాగార్జునసాగర్-దేవరకొండ

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్


ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

గుర్రంపోడు, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యం కారణంగా ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు విద్యుత్ వైర్లు సైతం ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. గుర్రంపోడు మండలంలోని పిట్టెలగూడెం గ్రామ సమీపంలో రోడ్డు వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. గ్రామానికి వెళ్లే రోడ్డుకు వ్యవసాయ పొలానికి ఆనుకొని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కంచె లేదు. దీంతో ఎప్పుడు, ఎవరు ప్రమాదం బారిన పడతారో తెలియని పరిస్థితి. భూమి మీది నుంచి మొక్కల తీగలు సఫోర్ట్ వైర్లను అల్లుకొని విద్యుత్ సరఫరా జరిగే వైర్లను సైతం తాకాయి. దీంతో వర్షం పడితే కింది వరకు విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేసి అల్లుకున్న తీగలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పట్టణ పరిధి పెరిగేనా..?

ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో సమీప పురపాలికలను విలీనం చేసింది. ఈ తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా పురపాలికల అభివృద్ధి, పరిధిపై చర్చ జోరుగా జరుగుతోంది. పట్టణీకరణ శరవేగంగా జరుగుతున్న తరుణంలో సమీప గ్రామాలను చేరిస్తే పరిపాలన సులభతరం కావడంతో పాటు అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని ప్రజాసంఘాలు నాయకులు అభిప్రాయ పడుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి - మిర్యాలగూడ టౌన్)

నాలుగు దశాబ్దాల క్రితం మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న మిర్యాలగూడ ప్రస్తుతం గ్రేడ్ వన్ మునిసిపాలిటీగా అభివృద్ధి చెంది, స్పెషల్ గ్రేడ్ కోసం పోటీ పడుతోంది. లక్ష లోపు జనాభాతో 17 చదరపు కిలో మీటర్లు ఉండేది. మిర్యాలగూడ మునిసిపాలిటీలో తొలుత 34 వార్డులు ఉండగా, శివారు ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో 36 వార్డులకు చేరింది. ఇక 17 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం ఉన్న పట్టణ పరిధి 21 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణానికి చేరింది. ఇక 2014లో



శివారు ప్రాంతంలోని నందిపాడు, చింతపల్లి, గణేష్‌నగర్, రవీంద్రనగర్ తదితర గ్రామాలను పట్టణంలో విలీనం చేయడంతో వార్డుల సంఖ్య 36 నుంచి 48కి చేరగా ప్రస్తుత మునిసిపాలిటీ విస్తీర్ణం 28.32 చదరపు కిలోమీటర్లు ఉన్నట్లు పట్టణ ప్రణాళిక అధికారులు తెలిపారు.

స్పెషల్ గ్రేడ్‌కు ఎదిగేనా..!

జనాభా ప్రాతిపదికన లక్షన్నరకు పైగా జనాభా ఉన్న పట్టణాలను స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీగా ప్రకటిస్తారు. పట్టణ జనాభా గత గణాంకాల ప్రకారం లక్షా 47వేలకు పైగా ఉండగా, ప్రస్తుతం పట్టణ జనాభా సుమారుగా లక్షా 75 వేలకు చేరినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ ప్రాతిపదికన గ్రేడ్-1 మునిసిపాలిటీగా ఉన్న మిర్యాలగూడను స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీగా ప్రకటించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

విలీనం లేనట్లేనా..?

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మునిసిపాలిటీలో సమీప గ్రామాలను విలీనం చేసేందుకు గతంలో ప్రణాళికలు రూపొందించారు. పట్టణ శివారులోని అవంతీపురం, బాదలాపురం, యాద్గార్‌పల్లి, శెట్టిపాలెం, వెంకటాద్రిపాలెం గ్రామాలను పట్టణంలో విలీనం చేస్తే పురపాలిక విస్తీర్ణం 40 చదరపు కిలోమీటర్లకు పెరగగా, వార్డుల సంఖ్య 48 నుంచి 60కి చేరుతుందని భావించారు. ఇక మునిసిపాలిటీ జనాభా రెండున్నర లక్షల కు చేరుతుందని అధికారులు అంచనా వేయగా, జనాభా ప్రాతిపదికన స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీగా మారుతుందని, తద్వారా పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని పట్టణ ప్రజలు ఆశించారు. అయితే ఇప్పటికే పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడం, ప్రభుత్వం సైతం జీహెచ్ఎంసీలో సమీప పురపాలికలను విలీనం చేసేందుకు ప్రతిపాదించి, మునిసిపాలిటీలు / కార్పొరేషన్ల విస్తరణ ఊసే ఎత్తకపోవడంతో పట్టణంలో శివారు గ్రామాల విలీనం చేసే ప్రక్రియకు బ్రేక్ పడినట్లేనని ప్రజా సంఘాలు పేర్కొంటున్నాయి.

విస్తరించాల్సిన అవసరం ఉంది



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ మునిసిపాలిటీని విస్తరించాల్సిన అవసరం ఉంది. పట్టణ పరిధి, జనాభా పెరిగితే. అదనపు నిధులు మంజూరవుతాయి. విద్య, వైద్య, పారిశ్రామిక రంగాల్లో అవకాశాలు మెండుగా ఉండటంతో స్థానికేతరులు ఇక్కడకు చేరుకుంటున్నారు. స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీగా ప్రకటిస్తే మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు పట్టణానికి ప్రత్యేక గుర్తింపు వస్తుంది.

- వడ్డెబోయిన శ్రీనివాస్, టీడీపీ పట్టణ కన్వీనర్, మిర్యాలగూడ.

ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలి



మునిసిపాలిటీలో శివారు గ్రామాల వీలీనం, వార్డుల పెంపు తదితర అంశాలు పాలసీ మ్యాటర్‌లోకి వస్తాయి. జరుగుతున్న పట్టణాభివృద్ధి, పెరుగుతున్న జనాభా అంశాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిస్తూనే ఉంటాం. పట్టణాన్ని అన్ని విధాలుగా నవీకరణ చేస్తున్నాం. గ్రేడ్ వన్ మునిసిపాలిటీ స్పెషల్ గ్రేడ్‌గా మారితే ఆదాయం పెరగడంతో పాటు అభివృద్ధి జరుగుతుంది.

- శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్, మిర్యాలగూడ


పీటీనగర్‌లో స్వాములకు సన్మానిస్తున్న నాయకులు

అయ్యప్ప దీక్షతో మానసిక ప్రశాంతత

చింతపల్లి, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప దీక్షతో మానసిక ప్రశాంత కలుగుతుందని మాజీ ఎంపీపీ కొండూరి భవానీపవన్‌కుమార్ అన్నారు. మండలంలోని గొడకొండ్ల, పీటీనగర్, నల్లవెల్లి, పోలేపల్లి గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారులు ఆదివారం శబరిమలకు పాదయాత్ర పూర్తి చేసుకొని వచ్చారు. ఈ మేరకు గ్రామస్థులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాలధారులు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దీక్ష నియమాలను పాటించి శబరిమలకు వెళ్తే కోరిన కోర్కెలు నెరవేరే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అంగిరేకుల గోవర్ధన్, పూరె లక్ష్మణ్, సందపట్ల రాజేష్ సాగర్, లక్ష్మణ్ సాగర్, గొట్టె పర్వతాలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరిక

● ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ మండలం కర్నాటిపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్‌లో చేరినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. డిండి ఎత్తిపోతల, ఎస్ఎల్‌బీసీ, పెండ్లిపాకల, నక్కలగండి, ఏఎమ్మార్పీ ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తూ సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

గుర్రంపోడు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): గుర్రంపోడు మండలంలోని మక్కపల్లి గ్రామానికి చెందిన పలువురు ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరినట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి తెలిపారు. అందులో శీనయ్య, కోరే సంజీవ, బల్లెం రాంబాబు, అందుగుల శివ పార్టీలో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునుకుంట్ల రాజేష్‌రెడ్డి, మేక రఘుపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోట మైసమ్మకు డీసీసీ అధ్యక్షుడి పూజలు


కోటమైసమ్మ గుడిలో పూజలు చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్‌నేత

నిడమనూరు, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇండ్లకోటయ్యగూడెం సమీపంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కోటమైసమ్మ గుడిలో ఆదివారం డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్‌నేత ప్రత్యేక పూజలు చేశారు. పదవి చేపట్టిన తర్వాత ఆయన నాయకులతో కలిసి వచ్చి మొదటిసారి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి ఆశీర్వచనం అందించారు. అనంతరం తుమ్మడం గ్రామంలోని టీపీసీసీ యూత్ నాయకుడు యడవెల్లి వల్లభ్‌రెడ్డి ఇంటికి వెళ్లి పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో యడవెల్లి విక్రమ్‌రెడ్డి, అంకతి సత్యం, మార్తి సురేందర్‌రెడ్డి, చామల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో పట్టు చిక్కే దెవరికో?

ప్రధాన పార్టీల్లో ఆశావహుల మంతనాలు

చందంపేట,నవంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం నిర్ణయించడంతో అందుకు అనుగుణంగా రిజర్వేషన్‌ల ప్రక్రియ పూర్తిచేసి నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో గ్రామాల్లో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. చందంపేట మండలంలో మొత్తం 30 సర్పంచులు, 250 వార్డు సభ్యులు, 31,92,000 ఓటర్లు ఉన్నారు. మండలంలో మూడవ విడత ఎన్నికల ప్రక్రియ జరుగుతున్నందున ప్రధాన పార్టీల అనుచరులు, మద్దతుదారులు మంతనాలు ముమ్మరం చేశారు. ప్రధానంగా అధికార పార్టీలో ఆశావహుల సంఖ్య అధికంగా ఉండటం కారణంగా సర్పంచుల ఎంపిక తలనొప్పిగా మారింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు పోటాపోటీగా సిద్ధమవుతున్నారు.

అధికార కాంగ్రెస్‌లో తీవ్ర పోటీ

పెద్దఅడిశర్లపల్లి: సర్పంచ్ ఎన్నికలు రాజకీయ పార్టీలకు కత్తిమీద సాములా మారిపోయాయి. ముఖ్యంగా అధికార పార్టీ కాంగ్రెస్‌లో తీవ్రంగా ఉంది. నోటిఫికేషన్ వెలుబడిన క్షణం నుంచి గ్రామాలన్నీ


అభ్యర్థి ఎంపికకు మంతనాలు చేస్తున్న గ్రామస్థులు

ఎన్నికల మూడ్‌లోకి వెళ్లిపోయాయి. ఉమ్మడి పీఏపల్లి, గుడిపల్లి మండలాలలో 37 గ్రామ పంచాయతీలు, 320వార్డులు ఉన్నాయి. గుడిపల్లి మండలంలో 12 గ్రామ పంచాయతీలకు పురుషులు- 6066, స్త్రీలు 6205 మొత్తం 12,271 ఓటర్లు తమ ఓటు హక్కును పరీక్షించుకోనున్నారు. అదేవిధంగా పీఏపల్లి మండలంలో 25 గ్రామ పంచాయతీలకు గాను పురుషులు 13848, స్త్రీలు 13790 మొత్తం 27644 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతీ పంచాయతీలోనూ ఎవరు పోటీ చేస్తున్నారన్న చర్చ హాట్ టాపిక్‌గా మారింది. అభ్యర్థుల ఎంపికలో పార్టీలు తీవ్రమైన పరీక్షను ఎదుర్కొంటున్నాయి. పార్టీల అంతర్గత లాబీయింగ్ చేస్తూ ముందుకు వెళ్తున్నారు. టికెట్ కోసం ఆశలు పెట్టుకున్న నాయకులు తమ బలగాలను రంగంలోకి దింపారు. ప్రతీ గ్రామ పంచాయతీలోనూ ఎవరికి టికెట్ వస్తుందా అనే సందేహమే సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అధికార కాంగ్రెస్‌కు స్వంతంత్రుల పోటీ అధినాయకత్వాల అంచనాలకు దొరకడం లేదు. దీంతో పార్టీ పెద్దలకు తలనొప్పిగా మారింది. ముఖ్యంగా రెబల్ అభ్యర్థుల సమస్య చికాకు పుట్టిస్తోంది. టికెట్ రాకపోతే స్వంతంత్రంగా పోటీ చేస్తామని చాలా మంది ముందే ప్రకటన చేస్తూ పార్టీల నేతలను ఇబ్బందిలో పడేస్తున్నారు. వారిని బుజ్జగించేందుకు రాత్రి సమయంలో సమావేశాలు, ఆఫర్లు, భవిష్యత్తులో నామినేటెడ్ పోస్టుల హామీలతో తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఖర్చు, ఒత్తిడి ఈ రెండు అంశాలు ఇప్పుడు అభ్యర్థుల ఎంపికలో కీలకంగా మారాయి. గ్రామాల్లో ఇప్పటికే ప్రచార పర్వం మొదలైంది. ఎన్నికల క్యాంపెయిన్, ఒకరిపై ఒకరు ఆరోపణలతో పల్లె రాజకీయం హీటెక్కుతుంది.

జోరుగా సాగుతున్న సమావేశాలు

చింతపల్లి: చింతపల్లి మండలంలో మొత్తం 36 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నాయకులు సర్పంచుల అభ్యర్థుల ప్రక్రియలో గ్రామాల్లో ప్రత్యేక సమావేశాల ఏర్పాటు చేసుకొని అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో బిజీబిజీ అయ్యారు. ఎన్నికల్లో అన్నీ పార్టీలకు చెందిన నాయకులు గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని పక్కా ప్రణాళిక తయారు చేసుకుంటున్నారు. డిసెంబరు 3వ తేదీన అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేసుకోవాలని ఎన్నికల కమిషన్ సూచించడంతో అభ్యర్థుల ఎంపిక పనిలో నిమగ్నమయ్యారు. దీంతో ఎక్కడ చూసినా గ్రామల్లో సందడి వాతావరణం నెలకొంది.

గేటు పడిందంటే అంతే సంగతులు

(ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ టౌన్)


రైల్వేట్రాక్ వద్ద నిలిచిన వాహనాలు

మిర్యాలగూడ పట్టణంలోని సాగర్‌రోడ్డులో రైల్వే ట్రాక్ వద్ద నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. ధాన్యం, సరుకు రవాణా కోసం ఎఫ్‌సీఐ గోదాంకు వచ్చే గూడ్సు రైలుకు మార్గం ప్రధాన రహదారి పైనుంచే ఉంది. దీంతో గూడ్సు బండి వచ్చినప్పుడల్లా కిలోమీటరు మేర వాహనాలు నిలిచిపోతున్నాయి. రైలు వెళ్లేందుకు 5 నిమిషాలు పడుతుండగా, రైలు వెళ్లాక ట్రాఫిక్ క్లియర్ కావడానికి చాలా సమయం పడుతోంది. అందుకు కారణం రహదారి మరీ ఇరుకుగా ఉండటమేనని స్థానికులు వాపోతున్నారు. అటు, ఇటు నిలిచిన వాహనాలు నింపాదిగా వెళ్లాల్సి వస్తోందని, కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిగా గుర్తింపు పొందినప్పటికీ ఇబ్బంది తప్పడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు పరిస్థితిని అధికారులకు వివరించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వైభవంగా హనుమాన్ గాయత్రీ యజ్ఞ మహోత్సవం


ఆంజనేయస్వామి ఆలయంలో గాయత్రి యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న స్వాములు

దేవరకొండ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): దేవరకొండ పట్టణంలోని తుల్యమ్మకుంట శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో 28వ మండల పూజ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ గాయత్రీ మహాయజ్ఞం కార్యక్రమాన్ని మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవాలయ పీఠాధిపతి జయరాములు గురుస్వామి, దేవరకొండ అయ్యప్పస్వామి దేవాలయ గురుస్వామి చంద్రమౌళిస్వామి ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు. అనంతరం అభిషేకం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. మూలవిరాట్ విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు బూషరాజు యాదగిరి గురుస్వామి, ఉపాధ్యక్షుడు గెల్వయ్య గురుస్వామి, మాలధారులు ఎన్ఎన్ చారి, గణేష్, గోపాల్‌నాయక్, ఆంజనేయస్వామి భక్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

బీసీలకు న్యాయం చేయాలి

మిర్యాలగూడ టౌన్, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): బీసీలకు న్యాయం చేయాలని సంక్షేమ సంఘం నాయకులు చేగొండి మురళీధర్, బంటు కవిత కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో ఆదివారం నిర్వహించిన రాజకీయ యుద్ధభేరి సభకు సంఘం నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు అరకొర రిజర్వేషన్లు అమలుచేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ముప్పల రామకృష్ణ, సాయి, సత్యప్రకాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అనుమతితో ప్రచారాలు చేసుకోవాలి

హాలియా, నవంబరు 30 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున నామినేషన్ దాఖలు, ప్రచార కార్యక్రమాలు, ఊరేగింపులు, ర్యాలీలు సమావేశాలు నిర్వహించే ముందు తప్పనిసరిగా తహసీల్దార్ అనుమతి పొందాలని హాలియా ఎస్ఐ సాయిప్రశాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మద్యం దుకాణాలకు ఎన్నికల కిక్

(5వ పేజీ తరువాయి)

సమకూరనుంది. అదేవిధంగా నూతన సంవత్సరంలో జనవరి మొదటి వారం నుంచి సంక్రాంతి సీజన్ ప్రారంభంకానుంది. ఆ పండుగకు కూడా ఎక్సైజ్ శాఖకు భారీగా ఆదాయం సమకూరనుంది. భారీగా అంచనాల నేపథ్యంలో మద్యం షాపులకు అధిక మొత్తంలో స్టాక్‌ను పెంచే అవకాశాలు కూడా ఉన్నాయి.

రెండో విడత నామినేషన్లు షురూ..

(5వ పేజీ తరువాయి)

చెందిన ముగ్గురు వరకు పోటీలో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా వారితో సంప్రదింపులు జరిపి, వారిని బరిలో నుంచి తప్పించేలా ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానిక మండల అధ్యక్షులు, సీనియర్ పార్టీ నేతలతో తాము రంగంలోనే ఉంటామని ఖరాఖండిగా చెబుతుండటంతో తీవ్ర గందరగోళం నెలకొంటుంది. ఎలాగైనా నచ్చచెప్పేందుకు వారితో చర్చలు జరుపుతున్నారు.

ప్రారంభమైన రెండోవిడత నామినేషన్ల ప్రక్రియ

హాలియా, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ డివిజన్‌లో ఈ నెల 14న నిర్వహించనున్న రెండోవిడత పంచాయతీ ఎన్నికలకు ఆదివారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మొదటి రోజు వివిధ మండలాల్లో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాలలో అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. 148 గ్రామ పంచాయతీలు ఉండగా 92 మంది సర్పంచ్ స్థానాలకు, 1260 వార్డులకు గాను 77 వార్డులకు నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. అనుముల మండలంలో 24 గ్రామ పంచాయతీలకు 11 మంది సర్పంచ్ అభ్యర్థులు, 202 వార్డులకు 10 మంది అభ్యర్థులు, త్రిపురారం 32 గ్రామ పంచాయతీలకు 19మంది సర్పంచ్‌కు, 270 వార్డులకు 18 మంది, తిరుమలగిరి(సాగర్) మండలంలో 35 సర్పంచ్‌లకు 26మంది, 288 వార్డులకు 17 మంది, పెద్దవూర మండలంలో 28గ్రామ పంచాయతీలకు 17 మంది, 244 వార్డులకు 21 మంది, నిడమనూరు మండలంలో 29 గ్రామ పంచాయతీలకు 19 మంది సర్పంచ్‌లకు, 256 వార్డులకు గాను 11మంది అభ్యర్థులు తమ నామినేషన్లు వేశారు. తొలిరోజు ఆదివారం నామినేషన్ల ప్రక్రియ కొంత మేరకు మందకొండిగా జరగగా సోమ, మంగళవారాల్లో సర్పంచ్, వార్డ్ సభ్యుల స్థానాలకు మరిన్ని నామినేష్లు దాఖలు చేసే అవకాశం ఉంది.

తిరుమలగిరి(సాగర్): మండలంలో ఆదివారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మండలంలో మొత్తం 35 గ్రామపంచాయతీలు ఉండగా 8 క్లస్టర్ గ్రామాల్లో నామినేషన్లను సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్లు అభ్యర్థుల నుంచి స్వీకరించారు. అల్వాల గ్రామపంచాయతీకి సంబంధించి సర్పంచ్‌కు ఇద్దరు, వార్డుకు ముగ్గురు, పెద్దబావితండాలో సర్పంచ్‌కు ఒకరు, తిరుమలగిరిలో సర్పంచ్‌కు నలుగురు, వార్డుకు ఒకరు, రంగుండ్లలో సర్పంచ్ 2, వార్డుకు 1, కొంపల్లిలో సర్పంచ్‌కు 2, చిలకలాపురంలో సర్పంచ్‌కు 1, రాజవరం సర్పంచ్‌కు 1, జువ్విచెట్టుతండాలో సర్పంచ్‌కు 2, వార్డుకు 7, నాయకునితండాలో సర్పంచ్‌కు 1, వార్డులకు 4, మేగ్యాతండాలో సర్పంచ్‌కు 1, సీత్లాతండాలో సర్పంచ్‌కు 1, ధన్‌సింగ్‌తండాకు 1, నాగార్జునపేటతండా సర్పంచ్‌కు 1, గోడుమడక సర్పంచ్‌కు 1, వార్డుకు 1, జాల్ తండా సర్పంచ్‌కు 2, నెల్లికల్ సర్పంచ్‌కు 2, చెంచోనితండా సర్పంచ్‌కు 1 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మండలంలో మొదటిరోజు సర్పంచ్ స్థానానికి 26, వార్డులకు 17 సెట్ల నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వివరించారు.


పెద్దవూర: పులిచర్లలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీవో ఉమాదేవి


త్రిపురారం: పెద్దదేవులపల్లి క్లస్టర్‌లో నామినేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో శ్రీనివాస్

మాడ్గులపల్లి: మండలంలోని 28 గ్రామపంచాయతీల్లో 238 వార్డు సభ్యులకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటిరోజు 11 సర్పంచ్ స్థానాలకు, 8మంది వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు చేశారు. మొదటిరోజు నామినేషన్ల ప్రక్రియ మందకొడిగా సాగడంతో గ్రామాల్లో పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల ఎంపిక పూర్తికాకపోవడం, సోమవారం అధిక సంఖ్యలో నామినేషన్లు వేసే అవకాశం ఉంది.

త్రిపురారం: త్రిపురారం మండలంలో 19 మంది సర్పంచ్ అభ్యర్థులు, వార్డులకు 18 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు ఎంపీడీవో కూన్‌రెడ్డి విజయకుమారి తెలిపారు. మండలంలోని పెద్దదేవులపల్లి క్లస్టర్‌లో జడ్పీ సీఈవో శ్రీనివాస్ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు.

నిడమనూరు: మండలంలో ఈనెల 14న నిర్వహించనున్న రెండో విడత పంచాయతీ ఎన్నికలకు ఆదివారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మొదటి రోజు మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచ్ పదవులకు 16 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అదే విధంగా 17 మంది వార్డు సభ్యులకు నామినేషన్లు వేశారు. నిడమనూరు, తుమ్మడం, వెంకటాపురం, పార్వతీపురం గ్రామాల నుంచి రెండు చొప్పున, నారమ్మగూడెం, రేగులగడ్డ, మార్లగడ్డక్యాంపు, వేంపాడ్, ముకుందాపురం, ఎర్రబెల్లి గ్రామాల నుంచి ఒకటి చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. నిడమనూరు మేజర్ గ్రామ పంచాయతీ నుంచి బొల్లం లక్ష్మీశ్రీనివాస్ నామినేషన్ వేశారు. కాగా సోమవారం అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు కానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

వేములపల్లి: మండలంలో తొలిరోజు నామినేషన్ వేసేందుకు అభ్యర్థులు అంతగా ఆసక్తి చూపకపోవడంతో నామినేషన్ క్లస్టర్ కేంద్రాలు వెలవెలబోయాయి. మండలంలో 12 గ్రామపంచాయతీల పరిధిలోని 12 సర్పంచ్ స్థానాలకు గాను వేములపల్లి, శెట్టిపాలెం, ఆమనగల్లు, కామేపల్లి గ్రామాల్లో ఒక్కొక్క నామినేషన్ వచ్చింది. అదేవిధంగా మండలంలో మొత్తం 116 వార్డులకు గాను శెట్టిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో కేవలం ఒక వార్డుకు ఒక నామినేషన్ మాత్రమే అందిందని మండల ఎన్నికల అధికారి జితేందర్‌రెడ్డి తెలిపారు.

పెద్దవూర: మండలంలో 28 గ్రామపంచాయతీలకు 244వార్డు సభ్యులకు నామినేషన్లు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ స్థానాలకు 17దరఖాస్తులు వార్డు సభ్యుల ఎంపికకు 24దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు. అనంతరం నామినేషన్ల స్వీకరణ సరళిని పరిశీలించారు.

అడవిదేవులపల్లి: మండలంలో 13 గ్రామపంచాయతీలు, 108 వార్డు స్థానాలు ఉండగా మొదటి రోజు 10 మంది సర్పంచ్, ఏడుగురు వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. అడవిదేవులపల్లి క్లస్టర్ పరిధిలో సర్పంచ్ స్థానాలకు 3, వార్డు స్థానానికి 1, బాల్నెపల్లిలో సర్పంచ్ స్థానానికి 1, వార్డుకు 1, ముల్కచర్లలో సర్పంచ్ స్థానానికి 2, వార్డుకు 1, ఉల్సాయిపాలెంలో సర్పంచ్ స్థానాలకు 4, వార్డు స్థానాలకు 4 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో..
'ఆంధ్రజ్యోతి'కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా! పత్రిక పంపిణీలో ఏమైనా అసౌకర్యం ఎదురైందా! మాకు సమాచారమివ్వండి.. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు. సంప్రదించగలరు : మిర్యాలగూడ, దేవరకొండ, హాలియా
ACM - 9985411394 Miryalguda ACO - 9963624250, Miryalguda SR - 9542690885, Devarkonda SR - 9392062350, Haliya SR - 9885226544